Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, FRIDAY, 7-8-42 * No. 124

వైస్రాయికి తెలియపర్చటానికి గాంధిజీ సంకల్పం

మహాత్ముని కార్యక్రమ వివరణ

ఏవిధంగానైనా తగాదాలేకుండా చేయాలనే ఉద్దేశం

సరియైన జబాబువస్తే రాయబారాలు జరుపవ సంసిద్ధత

బొంబయి, ఆగస్టు 6:—

అసోసియేటెడ్‌ప్రెసు విలేఖరి కాంగ్రెసు వర్కింగుకమిటీ తీర్మానం మీద ప్రత్యేకముగా అడిగిన ప్రశ్నలకు మహాత్ముడు సమాధానం చెపుతూ కాంగ్రెసు సంఘం తీర్మానం చేసింతరువాత ఉద్యమాన్ని ప్రారంభించటానికి ముందు వ్యవధి ఉంటుందనిన్ని, అప్పుడు రాయబారాలు జరపక పోయినా వైస్రాయికి ఒకలేఖ వ్రాసి యేవిధమైన తగాదా లేకుండా సమాధానం చేసుకోవలసిందిగా సంగతిసందర్భాలన్నీ తెలియజేస్తూ మనిన్ని, అనుకూలంగా సమాధానం వస్తే వారు వ్రాసినలేఖను ఆధారం చేసుకొని రాయబారాలు జరుపవచ్చుననిన్ని చెప్పిరి.

ప్ర:— ఇప్పుడు మీరుచేసిన తీర్మానానికి అర్థము శాంతికి సమాధానానికి రావలెననా లేక కయ్యానికి కాలుదువ్వుదామనా? కయ్యానికి సిద్ధమైనట్లే అర్థమని విదేశీయ పత్రికావిలేఖరులు ముఖ్యంగా అర్థం తీస్తున్నారు. తీర్మానం చివర మాడుబారాలే ముఖ్యంగా ఆచరణీయభాగాలనుకుంటున్నారు. తీర్మానంలో ప్రథమభాగం ప్రధానమంటారా, లేక చివరభాగమంటారా?

ఉ:—దౌర్జన్యరాహిత్య సంరంభం చేయాలని సంకల్పించినా, చేస్తున్నా శాంతంగా సమాధానం చేసుకోటమే ముఖ్యంగా ఉంటుంది. తప్పక అవసరమేర్పడితే కయ్యం.

ప్ర:—మీరు వెంటనే తాత్కాలిక ప్రభుత్వాన్ని స్థాపించాలని తలపెట్టారా? అయితే అది యెట్లా ఆచరణలోకి వస్తుందనుకుంటారు? ఈతీర్మానాన్ని అ. భా. కాం. సంఘం అంగీకరించటానికి సార్వజనిక సంరంభాన్ని ప్రారంభించటానికి మధ్య యేమైనా వ్యవధి ఉంటుందా?

ఉ: బ్రిటిషువారు మనపూర్వకంగా స్వాతంత్ర్యాన్ని ప్రవేశపెట్టేటట్లయితే వెంటనే తాత్కాలికప్రభుత్వం యేర్పడుతుంది. అది అహింసమీద ఆధారపడి ఉంటుంది. అందర విశ్వాసానికి పాత్రమై ఉంటుంది. దానిలో అన్నిపక్షాలు స్వేచ్ఛగా చేరటానికి అవకాశముంటుంది.

ప్ర:—సార్వజనికోద్యమాన్ని ప్రారంభించటానికి పూర్వం కాంగ్రెసుకు బ్రిటిషు ప్రభుత్వానికి యేమైనా రాయబారాలు జరుగుతయ్యని మీరు అనుకుంటున్నారా?

ఉ:— కాంగ్రెసు తీర్మానం చేసిం తరువాత కొంత వ్యవధి నిచ్చి సంరంభం ప్రారంభిద్దామనే నేననుకున్నాను. నేను చేదామనుకొన్నదానిని రాయబారాలనే పేరుతో పిలవవచ్చునేమో నాకు తెలియదు. అయితే వైస్రాయికి ఒక ఉత్తరం మాత్రం వెళుతుంది. అదేమి ఒక అల్టిమేటం కాదు. తగాదాలే కుండా చేసుకోటానికి తగ్గ విషయాలు అందులో వివరించి వాదిస్తాను. అందుకు అనుకూలమైన సమాధానంవస్తే నాలేఖనే ఆధారం చేసుకొని రాయబారాలు జరుపవచ్చు.

సమాధానానికి వ్యవధి

ప్ర: అ. భా. కాం. సంఘం తుదిక్షణంలో విజ్ఞప్తిచేసింతరువాత బ్రిటిషుప్రభుత్వం నుంచి మిత్రమండలి రాజ్యాలనుంచి ఏవైనా సమాధానం వస్తుందేమో యెంతకాలం వేచియుండి చూడగలరు?

ఉ:—అధికారంనుంచి వెంటనే ఉపసంహరించుకోవలెనని కోరటంచేత యెక్కువ వ్యవధి నిస్తే ఆ ఉద్దేశం నెరవేరదు. కారణము ఈ వ్యవధిలో యేమో వస్తుందని యుద్ధాన్ని ఆపివేయరు గదా! వర్కింగు కమిటీ గూడా యీదేశంలో యుద్ధప్రయత్నాల కనుకూలంగా స్వతంత్ర భారతీయుల అభిప్రాయం యెక్కువజేయవలెననే ఉద్దేశంతో ఉండటంచేత యెక్కువ వ్యవధినీయటం యిష్టంలేదు. అంతేగాకుండా భారతదేశమంతటా యేమవుతుందో అని అంతా నిరీక్షిస్తూ ఉండగా పరిస్థితులనుబట్టి యెంతవరకు అవసరమో అంతకుమించి దూరకుండటం కాంగ్రెసుకుగాని బ్రిటిషు అధికారానికిగాని మంచిదికాదు.

ప్ర:-ఆ తీర్మానంలో గోవినట్లు బ్రిటిషు ప్రభుత్వం భారతీయులకే అన్నిఅధికారాలు యిచ్చివేయటానికి ఒప్పుకుంటూ ప్రకటనచేసేటట్లైతే, తరువాత ప్రభుత్వం యేయాంపంలో ఉండాలో వివరాలు తయారుజేయటానికి కొంతవ్యవధి నీయ నుద్దేశించిరా?

ఉ:— నేనుమాత్రము వ్యవధి ఉంటుందనుకోటంలేదు. తాత్కాలికంగా యేప్రభుత్వం యేర్పడుతుందో దాంతోనే ఆవిధమైన పరిస్కారాలు చేసుకోవచ్చు.

జపానుయెడల గాంధీజీ వైఖరి

విదేశపత్రికల విలేఖరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతూ గాంధిమహాత్ముడు కాంగ్రెసు తీర్మానాంశాలను యింకను విశదపరిచెను.

ఒక అమెరికను విలేఖరి యిట్లు అడిగెను:

ప్ర:—మీరు జపాను విషయంలో వహించినవైఖరి అమెరికా కింకను కలవరముకలుగజేస్తున్నది. ఇదివరలో ఒక్కప్పుడు జపాను విషయం ఆలోచనలో ఉన్నా యిప్పుడు ఆదేశంమాట తలపెట్టటంలేదని మాకు హామీ నీయగలరా?

ఉ:—నేను అటువంటి హామీ నీయలేను. కారణమేమిటంటే నేను జపానుమీద ఆలోచిస్తున్నా భారతప్రభుత్వం స్వతంత్ర మెప్పుడో అయ్యేదినాన్న విషయం ఆలోచింప నిచ్చినా కేవలం మిత్రమండలి క్షేమం ఆశించే అని తెలుసుకోవలెను. దివ్య దర్శకుడు చేసే ఆలోచన ఆత్మవిశ్వాసం యిందులో ఉండవచ్చు. కాని యిందుపల్ల యుద్ధప్రయత్నాలకేమన్నీ అపాయంలేదు. మానవ లోకమంతా పీడననుభవిస్తూ ఉండగా మిత్రసూచన జేసినపుడు జపాను దాన్ని త్రోసివేస్తే అంతకన్న అపఖ్యాతి యింకోటుండదు. మిత్రమండలి రాజ్యాలు యేంగర్రంకోసం పోరాడుతున్నవో దానికి భంగం కలక్కుండా మిత్రత్వాన్ని నెరపగలవారు నమ్మకమైనవారు యెవరైనా ఉన్నట్లయితే వారాపనిని స్వయంగాచేస్తామన్నపుడు వద్దనరాదని నా ఉద్దేశము. అందువల్ల నారేమో తమ పక్షాన సంధి చేయటానికి పంపించారనే అర్థం యేమాత్రములేదు. నేను రాజీచేసే కార్యంలో దిగను, నా కామాత్రము ఆత్మగౌరవ ముంది. ఇదంతా యేదో పగలుకలగన్నట్లుగా ఉంది. ముందు స్వాతంత్ర్యము రావలెను. అపుడు స్వతంత్ర భారత ప్రభుత్వము మిత్రమండలి రాజ్యాలతో స్నేహపూర్వకంగా జేరి నేను తలపెట్టిన మానవ కారుణ్యకార్యానికి అంగీకరించవలెనని ఆ రాజ్యాలను కోరవలెను.

ప్ర:—యుద్ధానంతరం స్వాతంత్ర్యం యిస్తున్నామని హామీ యిస్తే మీరు ఒప్పుకుంటారా?

"కనివెట్టుకొని ఉండటం హానికరం"

ఉ.—మిత్రమండలి రాజ్యాలు తలపెట్టిన కార్యం సఫలం కావాలంటే యీ విషయంలో కనిపెట్టుకొని ఉండటం హానికరము. అందుకు క్రమమైన కారణాలు నేను చెప్పాను, చాలమంది కాంగ్రెసు వారులు చెప్పారు. యుద్ధానంతరం స్వాతంత్ర్యంవస్తే అందులో సొగసు యేమిన్నీ లేదు. స్వాతంత్ర్య సంపాదనకోసం భారతదేశం నిజమైన ప్రయత్నం చేసినట్లుండదు. భారతదేశంవంటి పెద్దదేశము అనేకవిధాల మిత్రమండలి రాజ్యాల విజయానికి సహాయముచేయ గల్గియుండియు చేయజాలకున్నందుకు అవమానంగా భావిస్తుంది. భారతదేశం యీవిధంగా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోవటమన్నదో అవసరమేమిటో కాంగ్రెసు చర్యలన్నింటికిని నేను చెపుతున్న ఆంతర్యమును తెలుసుకుంటే గాని విమర్శకులు గ్రహించలేరు.

ప్ర:— మీరు అవలంబింప గోరిన అహింసాప్రయుక్త చర్యలు యెటువంటివో కొన్ని చెప్పగలరా? మీరీ దేశములో ఆ విధముగా క్లిష్టపరిస్థితి యే విధముగా కలిగేటట్లు చేస్తారో చెపితే అమెరికా దేశీయులకు మేముస్పష్టముగా చెప్పగలము.

ఉ:— మీ రడిగిన ప్రశ్న చాలా బాగున్నది. జబాబు గూడా చెప్పగలను. కాని నేను చేసేదింతే అని చెప్పటాని కిష్టం లేదు. అందుచేత అమెరికనులు ఓపిక బట్టి యేమి జరుగుతుందో చూస్తుండవచ్చు. వారు యేమి జరుగుతుందో అనే ఆశ్చర్యభావాన్ని అణచేసుకొని యీదేశంలో యీ అహింసా కార్యాచరణ తీవ్రరూపాన్ని చూడవలసిన అవసరంలేకుండా నేనేటట్లు అమెరికా ప్రజాభిప్రాయం కలుగజేస్తే చాలు.

ప్ర:—శాసనోల్లంఘనంతో మిత్రమండలి యుద్ధ ప్రయత్నాలకు అడ్డు కలుగుతుంది. కాని మీరుమాత్రం కలగదంటారు. మీరు యెంత త్వరగా జయించగల్గుదామనుకున్నారు? అంతత్వరగా పని జరగటానికి సర్వత్ర సమ్మె అవసరంకాదా?

సమ్మె అవసరం కావచ్చు

గాంధీజీ యీక్రింది ప్రత్యుత్తరములనిచ్చెను:—

అహింసా కార్యాలన్నీ భగవంతుని నిర్ణయం ప్రకారం జరుగుతూవుంటయి. నాకిపుడున్న బలం నాదికాదు. అది ప్రతి అణువు సత్యస్వరూపుడైన భగవంతునినుండి వచ్చినది. ఆయన ఆకాశ మేఘములలోనుండేగు నాలో ప్రతిఅణువులోను వున్నాడు. అందుచేత నేను వాపెలు సేనాని వలె ఫలాని విధంగా జరుగుతుందని చెప్పలేను వాపెలుసేనాని ఏవిధంగా ఆలోచనజేసినిర్ణయించెనో, అట్లా జరిపించవచ్చు, వాటిని తలక్రిందులుచేయగల భగవంతుడు యెవడున్నాడు లేడు. భగవంతుని శక్తి మనకు అగోచరమైనది. అదృశ్యమైనది. కానిని సత్యమనవచ్చు, మానవుడు తన యిష్టమువచ్చినపేరుతో పిలువవచ్చు. త్వరలో నీ ఉద్యమం పూర్తిఅవటానికి మీరు చెప్పినట్లు సర్వత్ర సమ్మె అవసరంగావచ్చు. అది నా ఆలోచనలో లేకుండా పోలేదు. కాని నేను సార్వజనిక ఉద్యమాన్ని ప్రారంభించటంలో శత్రువిరోధ భావంతో గాకుండా మిత్రభావంతో పనిచేస్తున్నట్లు అనేకసార్లు ప్రకటించి ఉండటంచేత యెంతోజాగ్రత్తతో ప్రవర్తిస్తాను సర్వత్ర సమ్మెజేయటం అవసరమైతే నేను యేమాత్రం జవదీనేదిలేదని చెప్పగలను.

కలకత్తా, ఆగస్టు 6:—

1935 సంవత్సరమున జరుగవలసి యుండిన కమలా ఉపన్యాస మొసగుటకు మౌలానా అబుల్ కలాం ఆజాదుగారి పేరును కలకత్తా విశ్వవిద్యాలయపు సిండికేటువారు సెనేటుకు యిపుడు నిర్ణయించేయున్నారు. ముస్లిము భారతీయ విజ్ఞానముల పరస్పర, చారిత్రమ్యాలు గూర్చి యీ ఉపన్యాస మొసగబడును.

చైనాప్రజలకు మహాత్ముని సందేశం

బొంబయి, ఆగస్టు 7:—

చైనా ప్రజల నుద్దేశించి గాంధి మహాత్ము డీక్రిందివిధంగా ఒక సందేశాన్ని పంపెను:—

"ఇప్పుడు భారతదేశం చేస్తున్న స్వాతంత్ర్య సంరంభం భారతస్వాతంత్ర్యాని కెంత ముఖ్యమో చైనారక్షణకు గూడా అంత ముఖ్యమని చైనా తెలుసుకోవలెను. భారతదేశం స్వతంత్రదేశమైనపుడే చైనాకుగాని, రష్యాకుగాని, గ్రేటుబ్రిటనుకు గాని, అమెరికాకు గాని అత్యంతమైన సహాయం చేయగలదు."

మహాత్మునికి బొంబాయిలో స్వాగతము

కాంగ్రెసుకు తోడ్పడవలెను

అమెరికా చీనాలకు రాష్ట్రపతి విజ్ఞప్తి

బొంబాయి, ఆగస్టు 6:—

కాంగ్రెస్‌వారి కోర్కెను బ్రిటిషు ప్రభుత్వమువారంగీకరించుటకు తోడ్పడవలెనని కోరుచు కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు అమెరికాకు, చీనాకు, ఇంకా యితర దేశములకు ఉత్తరములు వ్రాయవచ్చునని స్థితిగతులు బాగుగా తెలిసిన కాంగ్రెసు బృందముల వారనుచున్నారు. దేశముమీదికి యెవ్వరు వచ్చినను సరే వారిని ఆయుధబలంతో ప్రతిఘటింప కాంగ్రెసు సిద్ధముగా నున్నదనియు, ప్రత్యేకముగా భారతదేశ మెవ్వరితోను సంధి చేసుకొనదనియు ఈ లేఖలో కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు స్పష్టము చేయును.

కాంగ్రెసు వర్కింగుకమిటీ అంగీకారము

బొంబాయి, ఆగస్టు 7:—

నేడు కాంగ్రెసు వర్కింగుకమిటీ మూడుగంటలకు సమావేశమై రూజ్వెల్టు అధ్యక్షునకు, మార్షలు చియాంగుకైషేకుకు, లండనులోని రష్యాప్రతినిధికి లేఖలను వ్రాయుటకు కాంగ్రెసు అధ్యక్షునకు అధికారము నిచ్చెను. మౌలానా అజదుగారు నేడు మధ్యాహ్నం 2 గంటలకు జరుగు అఖిల భారత కాంగ్రెసు సంఘ సమావేశములో వర్కింగు కమిటీ కొత్త తీర్మానమును అంగీకరింపగానే పై చెప్పిన ప్రముఖులకు లేఖలను వ్రాయ నుద్దేశించినట్లు అసోసియేటెడు ప్రతినిధితో చెప్పిరి.

భారతసమస్య విషయమై చైనా ఆందోళన

చుంకింగు, ఆగస్టు 7:—

భారతదేశమునందలి రాజకీయ స్థితిగతుల విషయమై వచ్చిన వార్తలనన్నిటిని చీనా ప్రభుత్వమువారు జాగ్రత్తగా పరిశీలించుచున్నారు. ప్రస్తుతము ఎట్టి విమర్శలు చేయరాదని అధికారులకు, పత్రికలకు హెచ్చరిక జరిగినది. భారతస్వాతంత్ర్యోద్యమము నెడల చీనావారికి సానుభూతి కలదు. కాని చీనా మిత్రమండలిలో చేరిన దేశమగుటచేత వాళ్లు తీర్మానమును బహిరంగముగా నంగీకరించుట, సమర్థించుట వీలుకాదు. మిత్రమండలి వారి యుద్ధ ప్రయత్నమునకు అంతరాయము కలిగించు నెట్టి అల్లరులు భారత దేశములో జరుగుటెంత మాత్రము పనికిరాదనిచీనా తలచుచున్నది. ఇండియాకు, బ్రిటనకు గూడ అంగీకార మగు రాజీజరుగవలెనని చీనా కోరుచున్నది.

గ్లస్టరుప్రభువు ఇంగ్లాండుచేరుట

లండను, ఆగస్టు 6:—

గ్లస్టరు ప్రభువు నాలుగు నెలలపాటు సుమారు 12 దేశాలలో యుద్ధకాల పర్యటన సుగావించి ఇంగ్లాండును చేరుకొన్నారు. వారు 42400 మైళ్లు ప్రయాణం చేశారు. అందు 34700 మైళ్ల ప్రయాణం విమానంలో జరిగెను. ఈసర్వటనమున వారు అక్షలకొలది సామ్రాజ్య సైనికులను రకరకాల ఏర్పాట్లను చక్కించిరి.

లిమిటెడ్, మద్రాసు.

ము ల అమ్మకము

పేర్కొనిన చిత్రముల అమ్మకమునకు ది 1942 చేయబడిన ఆజ్ఞలు కోరబడుచున్నవి:—

టికెట్టుకొక్కటో ప్రదర్శింపబడును ఒక కాపి)
,, ,, 2 కాపీలు)
,, ,, 3 కాపీలు)
జ ,, ,, 2 కాపీలు)
,, ,, 4 కాపీలు)
,, ,, 5 కాపీలు)

అధికారుల వ్రాసుకొనుడు.

పహించియున్న, సారథి, మానేజింగ్ డైరెక్టరు.

గాంధిమహాత్మ్య

నని రేడియో న

తెలుపుచున్నా

నము ప్రారంభమగు

చెప్పుటకు భారతస

ముగా తెలిసినవారెవ్వరునుండి

నిజస్థితులను గమనింపక ప్రయత్

రించుచున్నారనియు, మి మొదలగు

గాంధిగారు చాల హానిచేయ

నిశ్చట ప్రముఖులు తెలుప

నేటి సమావేశం

(*)

ప్రపంచదృష్టిని ఆకర్షించుచున్న విధం

(ప్రత్యేకవిలేఖరి)

బొంబాయి, ఆగస్టు 7:—

అఖిలభారత కాంగ్రెసు కమిటీ సభ నేటి మధ్యాహ్నము సమావేశమగును. వర్కింగ్ కమిటీ తీర్మానమును పండిత జవహర్‌లాల్ ప్రతిపాదించి, సర్దార్ వల్లభభాయ్‌గారు సమర్థించినతరువాత మహాత్ముడుపన్యసించును.

దేశమునందలి అన్ని ప్రాంతముల నుండియు ప్రతిరైలులోను ప్రేక్షకులు విస్తారముగా వచ్చుచున్నారు. నిన్ననే టికెట్లన్నియు అమ్ముడుపోయెను. చాల మంది టిక్కెట్లు దొరకకవెళ్లిపోవలసి వచ్చెను. కాంగ్రెస్ మహానాయకులు ఉపన్యసించుసభలకు అనేకవేలమంది ప్రజలు హాజరగుచున్నారు. గాంధిగారి ప్రార్థనలకు యింకా ఎక్కువమంది హాజరగుచున్నారు.

అ. భా. కా. కమిటీ సమావేశమున్నదని నిర్మింపబడిన పందిరిలో 10 వేల మంది కూర్చుండుటకు ఏర్పాటులకలవు. యేర్పాటులు చక్కగా నున్నవి. అన్ని యేర్పాటులు పూర్తియైనవి.

పత్రికా ప్రతినిధులకు 850 టిక్కెట్లు జారీ చేసిరి. ఇందులో విదేశపత్రికా ప్రతినిధులకు 50 టిక్కెట్లు జారీయైనవి. ఈ విదేశపత్రికా ప్రతినిధులలో బ్రిటెను, అమెరికా, రష్యా, చీనా దేశములవారు కలరు. సభ ప్రపంచ దృష్టి నాకర్షించెనుటకిది ప్రబల నిదర్శనముగా నున్నది.

సభకు 200 పైగా సభ్యులు రావచ్చును.

చార్‌మినార్ పాలిషుకీళ్ళప్రశస్తమైనది

FRENCH POLISH FOR POLISHING FURNITURE MADE FROM DENTURED SPIRIT

SIMPLEX CHARMINAR BRAND

REGD. MANUFACTURED BY TRADE MARK

SIMPLEX & E.P.C.O.

నైజాము డొమినియనులకు సోల్ యేజంట్లు:
నైజాం ట్రేడింగ్ యేజన్సీస్, 61, జేన్‌స్ట్రీట్, సికింద్రాబాద్.

ఇదుగో నా రహస్యము...

నొప్పులను అణచిపుచ్చి పోగొట్టుటకు

సారిడాన్

Saridon

ఉత్సాహము-ఉద్రేకము

బొంబాయి కాంగ్రెసు కాంపులో చెలరేగుట

నేడు మహాత్ముడు సభలో ఉపన్యసించును

రేపటితో సమావేశం ముగియును

(మా ప్రత్యేకవిలేఖరి)

బొంబాయి, ఆగస్టు 6:—

నిన్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారు గావించిన తీర్మానము కాంగ్రెస్ బృందములలో ఉత్సాహోద్రేకములను ప్రజ్వరిల్ల జేసినది. ఇదివరకు సంశయాత్ములైయుండినవారి సంశయములన్నియు నిప్పుడు పటాపంచలైనవి. కాంగ్రెస్‌కమిటీవారు నిర్దేశించిన మార్గము ననుసరించుటొక్కటే తమ విధియని వారు తలచుచున్నారు. కష్టములుకలిగినను సుఖము కలిగినను వర్కింగ్ కమిటీ ఆదేశమును శిరసావహించుటొక్కటే తమ కర్తవ్యమని వారు నమ్ముచున్నారు.

ఆంధ్ర ప్రతినిధులు

అ. భా. కాం. కమిటీ సభకు గాను మదరాసు ఎక్స్‌ప్రెసులో దక్షిణాపథమునుండి మరికొందరు ప్రతినిధులు యిచ్చటికి దయచేసిరి. వీరిలో డా॥ సుబ్బరాయను, శ్రీ గోపాలరెడ్డి, శ్రీ కళా వెంకట్రావు, శ్రీ తిరుమలరావు, శ్రీ పళ్లంరాజు, శ్రీ దండు నారాయణరాజు మున్నగువారలు కలరు. ఇంతవరకు ఆంధ్రదేశమునుండి 22 ప్రతినిధులు వచ్చిరి. ఆంధ్రపత్రిక సంపాదకులగు శ్రీ శంభుప్రసాదుగారు నేడిచ్చటికి దయచేసిరి.

తీర్మానము ఒకఅడుగు ముందుకువెళ్ళుచున్నది

క్రిప్సుసూచనలపై కాంగ్రెసు వైఖరి స్పష్టముచేయుట అలహాబాదు తీర్మానము యొక్క ముఖ్యోద్దేశ్యమై యుండ, ప్రస్తుత తీర్మానము ముందడుగు వేయుచున్నది. వెంటనే భారతదేశమునకు స్వాతంత్ర్యము లభించుచో కాంగ్రెసువారవలంబించు నిశ్చితమగు చర్యలను, పద్ధతులను తీర్మానము వివరించుచున్నది. సంగతి సందర్భముల నెరుంగక విదేశపత్రికలు గావించిన విమర్శలను గమనించి యే వర్కింగ్‌కమిటీవారు తీర్మానము గావించిరి. కేవలము భారతదేశ క్షేమము మాత్రమే గాక తమ క్షేమము విచారించినను భారతదేశమునకు స్వాతంత్ర్య మొసంగు టవసరమని తీర్మానము, బ్రిటను, మిత్రమండలి రాజ్యములను కోరుచు బ్రిటను మిత్రమండలి ఈ కోర్కె నంగీకరింపనిచో నవలంబింపదగిన చర్యను స్పష్టముచేయుచున్నది.

ఇంతియ కాదు, ఈ పోరాటమువలన కాంగ్రెసుకు సంక్రమించు అధికారమునందు భారతదేశప్రజలందరును భాగస్వాము లగుదురను వాగ్దానముతో-అత్యంతము వాంఛనీయమైన వాగ్దానముతో తీర్మాన మంతమగుచున్నది.

కొన్ని పరిస్థితులలో ఈ యుద్ధమునందు భారతదేశం తటస్థంగానుండుననియిదివరలో కాంగ్రెసువారు సూచించి యుండిరి. కాని యిప్పు డట్టిసూచన యేదియు కమిటీవారు చేయుటలేదు. పైగా, వెంటనే స్వాతంత్ర్య మొసంగుచో భారతదేశము మిత్రమండలి వారిలో చేరునని నిశ్చితముగా వారు ప్రకటించుచున్నారు.

వివాదములు లేకుండ నెగ్గును

వాదోపవాదములు లేకుండ తీర్మానమును అ. భా. కా. కమిటీవా రామోదింతురనుం నిస్సంశయము. వివాదాస్పదములు కాని కొన్ని సవరణ లుండిన నుండవచ్చును.

సమష్టిప్రయత్నము(ది జాయింటు ఎఫర్టు) అనుమాటలకు బదులు 'ఎట్టిసమష్టిప్రయత్నమునకైనను (ఎనీ జాయింటు ఎఫర్టు) అనుమాటల నిముడ్చవలెనని సవరణ ప్రతిపాదింపశ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఉద్దేశించుచున్నారు. ఆసియా, ఐరోపా, ఆఫ్రికా ఖండములలో విదేశీయపరిపాలనమునం దున్న ఏ దేశస్వాతంత్ర్యమునకైనను తమ భారతదేశము మిత్రమండలివారితో కలసి పోరాడునని తీర్మానముయొక్క ఉద్దేశ్యమైయున్నది. ప్రపంచమునందలి అన్ని దేశముల స్వాతంత్ర్యమునకు నిజముగా పోరాడినప్పుడే భారతదేశము మిత్రమండలివారితో కలియునని శ్రీవిశ్వనాథంగారి సవరణకు అర్థము. ప్రస్తుతము మిత్రమండలివారు గావించు చున్న పోరాటము అన్ని దేశముల స్వాతంత్ర్యము నకు కాదనియు, కొన్ని దేశముల స్వాతంత్ర్యమునకేయనియు, ఇట్టి సందర్భములో భారత దేశము ఈ పోరాటములో చేరనవసరము లేదను అర్థము శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి సవరణలో నిమిడియున్నది.

(4-వ పేజి చూడుడు)

చిత్రభానుసంవత్సరము

జెమిని
శ్రీవెంకటేశ్వర
టాకీస్
...లు.
...మాస్తాగా
31-3-42
రు వ్యత్తి ...
...ట్టి, ప్రొపైటరు.

...ము॥ కోర్టులో
O. S. 110/42
...గోవిందరెడ్డి.
...కొత్తరెడ్డి వెంకటప్ప
...ప్ప.
...శ్వర్థప్పగార్కి
...ని వాది, నాగసము
...మహలోని స. నెం. 138/4
...8 సెంబర్ల భూములహక్కు
...ధీనవిషయమై దావా రెవ్రజెం
...పాసిటీలో దావా దాఖలు చేసి
...డు. రెండవ ప్రతివాది అయిన
...శ్వర్థప్పకు దావానోటీసు 3 తూర్లు
...ను సమన్లు తీసుకోనందున పేరులో
...ప్ చేయడమైనది. వాయిదా 20-8-42 కి
...నారు. సదరుదినం 2 వ ప్రతివాది కోర్టు
...రారియెడుట పగలు 10½ గం॥కు హాజరై
దావాకు ఆక్షేపణలు చెప్పకోనంతటి అత
నిని ఎక్సుపార్టీగా డిక్లేరుచేసి, దావా పరి
ష్కరించబడునని యిందువల్ల నెల్లడివరచ
బడినది.
అనంతపురం 28-7-42 } కే. యస్. రాఘవాచార్, వకీలు.

కావలెను

బోర్డుహైస్కూళ్లలో విద్యార్థులకు హార్టికల్చరలు (తోటపని) నేర్పుటకు గాను, అర్హతగల ఉపాధ్యాయులు కావలయును. వారి సర్టిఫికెట్టులు, వయస్సు మొదలగు వివరములతో దరఖాస్తులు తూర్పు గోదావరి జిల్లా బోర్డు ప్రెసిడెంటుగారికి 15-8-1942 లేదీలోపున పంపవలెను. జీతము నెల 1-కి రు. 30-2/b-50. పూర్వానుభవముండుట మేలు.

కాకినాడ, 1-8-1942. } మ. పల్లంరాజు, జిల్లాబోర్డు ప్రెసిడెంటు.

కడపజిల్లాబోర్డు, కడప

ఈ బోర్డుక్రింద యిద్దరు ఎల్. టి. అసిస్టెంటుల ఉద్యోగములకు దరఖాస్తులు కావలెను. నిమ్నజాతులు, క్రిస్టియనులు, మహమ్మదీయులు, బ్రాహ్మణేతర హిందువులకు చెందినవారిలో తెలుగు రెండవ భాషగా తీసికొని ఫిజికల్ సైన్సు, మాథమాటిక్సులలో ఎల్. టి. ప్యాసయినవారు మాత్రమే దరఖాస్తులు పంపుకొనవలెను. ఈ సంవత్సరము స్కూలు మూయు వరకు మాత్రమే శాశ్వతాలికముగా పదరు ఉద్యోగములు ఉండును.

(సం.) కే. రామసుబ్బమ్మ, ప్రెసిడెంటు.

మద్రాసు పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటులో

అత్యవసరపరిస్థితులకుగాను తాత్కాలికముగా సూపర్‌వైజరులపదవికి, ప్యాసైన అప్పర్ సబార్డినేట్లు లేదా ఇంజనీరింగులో డిప్లమో పొందినవారు, లేదా గిండి యింజనీరింగు కాలేజీలో చదవిన బి.యి.లు లేదా దానికి సరియైనయోగ్యతలు కల వారివద్దనుండి, చీఫ్‌ఇంజనీరు, పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (జనరల్) గారిచే దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ఉద్యోగములు కేవలము తాత్కాలికము మాత్రమే. ఈ డిపార్టుమెంటులోని మామూలు సూపర్వైజర్లకుపలె వీరికి తరువరిఉద్యోగమునకు యెట్టి క్లెయిముండదు. ముందు తెలుపకుండగనే, యెప్పుడైనను తీసివేయబడవచ్చును. అప్పర్ సబార్డినేటు యోగ్యతలుగలవారికి నెలకు రూ. 70/- లు వంతునయినను బి. యి. లకు నెలకు రూ. 100/- వంతున యినను జీతము లివ్వబడును. దరఖాస్తులు చీఫ్ ఇంజనీరు, పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు, (జనరల్) చేపాక్, మద్రాసునకు పంపుకొనవలెను. కవరుపైన "పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటులో టెంపరరీ సూపర్వైజరు పదవికి దరఖాస్తు" అని వ్రాయవలెను.

యల్. వెంకటకృష్ణ అయ్యర్, చీఫ్ ఇంజనీరు, పి. డబ్లియు. డి. (జనరల్).

వసంతకుసుమాకరము
రసాయనముప్రమేహరోగములకుమంచిది
తు 1 కి రూ 30.
ఆర్యరసాయనశాల, ముక్త్యాల

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఆషాఢ బ॥ ద్వాదశి
1942 సం॥ ఆగస్టు 8 శనివారం
శ॥ ద్వా రా 2-3 మృ ఉ 7-3 వర్జ్యం
సా 4-21 మొ 6-8 కు.
బ॥ త్రయోదశి ఆగస్టు 9 ఆదివారం
ఆ॥ త్ర తె 4-5 ఆరు ప 9-39 వర్జ్యం
రా 10-53 మొ 12-39 కు.

ఆంధ్రపత్రిక
1942-వ సం॥ ఆగస్టు 7 తేది
శుక్రవారము

అవకతవకవాదం

"గాంధిగారు కోరినట్లు, బ్రిటిషు ప్రభుత్వం ఈ దేశమునుండి వెడలిపోయినయెడల, రాజప్రతినిధి .యుండడు, గవర్నర్లుండరు. శాసనసభలుండవు. పోలీసులుండరు. పన్నులు వసూలుచేసేవా రుండరు. దొంగతనాలు దోపిడులు హెచ్చిపోతాయి." పై వర్ణనలను చూస్తే, ప్రపంచమంటే ఏమీ యెరుగని మూలనుండు ముసలమ్మకబుర్లను కుంటారు. బహుశా ఈ రోజులలో ముసలమ్మలైనా ఇంత అవకతవకగాను హాస్యాస్పదంగాను మాట్లాడరనుకుంటాము. అదృష్టవశాత్తు, ప్రపంచమునందు, బ్రిటిషుపరిపాలన లేని రాజ్యాలు, బ్రిటిషు గవర్నర్లు రాజప్రతినిధులు లేని దేశాలు అనేకమున్నాయి. ఆ రాజ్యాలలో, సమర్థమైన స్వతంత్ర ప్రభుత్వాలున్నాయి. ఇంతకంటె అనేకరెట్లు సుభిక్షంగా నుండునట్లు, ఆ దేశముల ప్రజలు పరిపాలించుకుంటున్నారు. ఈ విషయములన్నీ ఈ రోజులలో అందరికి తెలిసినవే అందుచేత బ్రిటిషుప్రభుత్వం లేకపోతే సరియైనపరిపాలన యుండదని అనుకునేవా రెవరూ యుండరు.

అట్టి స్థితిలో, పై వాక్యములు సర్ స్టాఫర్డు క్రిప్సువంటి బ్రిటిషు మంత్రివర్గప్రముఖుడు నుడివియుండెనంటే, బహుశా చాలమంది నమ్మరు. కాని, నమ్మక తప్పనిసరి అవుతున్నది. అవి, సర్ స్టాఫర్డు క్రిప్సుగారు,గాంధిమహాత్ముడు భారతదేశానికి వెంటనేస్వాతంత్ర్య మొసగవలసినదని కోరుచు దెలిపిన హెచ్చరికను ఖండిస్తూ, భారతీయుల కిపుడు స్వాతంత్ర్యం మంచిది కాదని నచ్చజెప్పడానికి నుడివిన వాక్యాలు. వీనిని చూస్తే బ్రిటిషు రాజకీయ నాయకులస్థితి చివర కిట్టి హాస్యాస్పదమగు ప్రచారమునకు దిగవలసివచ్చినదే యని విచారపడవలసి వుంది.

భారతీయుల క్షేమంకోసం సర్ స్టాఫర్డు క్రిప్సుగారు కన్పరుచుచున్న ఆతురత నిజమైనదే ననుకున్నా- క్రిప్సుగారు వర్ణించిన ప్రమాదమే మీ యుండదని మహాత్ముడు ముందుగానే తెలియజేశాడు. బ్రిటిషు ప్రభుత్వం, సక్రమంగా, స్నేహభావంతో, పరిపాలనాధికారాన్ని భారతీయుల కప్పగించి వెళ్లిపోతే ప్రజాప్రతినిధులూ యధికారాన్ని వహించి అఘమాత్రమైనా సంచలనం లేకుండా యథాపూర్వం ప్రభుత్వంగా జరుపుకుంటారు. అటులగాక, అయిష్టంగా, వ్యవహారములు చెడగొట్టి వెడలిపోతే, కొలదిరోజులు కలవరములు జరిగినా, త్వరలోనే స్వతంత్రమైన ప్రజాప్రభుత్వము యేర్పడి, పరిపాలనను సాగించుకొనగలదని మహాత్ముడు స్పష్టంగానే వెల్లడించాడు. ప్రపంచ చరిత్రలో ఇట్టి నిదర్శనాలు కుప్పతెప్పలుగా నున్న విషయం క్రిప్సుగారికి గూడ తెలియనిదిగాదు. కనుక, బ్రిటిషుపాలనపోతే భారతీయులు అరాజకానికి గురియగుతారని క్రిప్సుగారు రేమాత్రం దిగులుపడనక్కరలేదు.

భారతదేశానికి సంపూర్ణస్వాతంత్ర్య మొసగుటకు బ్రిటను నిశ్చయించుకున్నదనీ, కాని అది యుద్ధానంతరం జరుగవలసిన పని గానీ, విషమ సంగ్రామంలో దగుల్కొనియున్న ప్రస్తుతస్థితిలో రాజ్యాంగమును మార్చుట సాధ్యం గాదనీ క్రిప్సుగారు భారతీయులలో కొందరికి నచ్చచెప్పుటకు ప్రయత్నిస్తున్నారు. అయితే క్రిప్సుగారీసందర్భంలో ఒక్కప్రశ్నకు సమాధానం చెప్పవలసివుంది. రెండువత్సరాలక్రింద, ఫ్రాన్సురంగమున యుద్ధ పరిస్థితులు అతివిషమముగ నున్నపుడు, చర్చిలుప్రధాని, ఫ్రాన్సు సామ్రాజ్యమును బ్రిటిషుసామ్రాజ్యమును కలిపి ఒకే సమష్టిసామ్రాజ్యముగ చేసుకొనెద మని సూచించలేదా. అంతకంటె, బ్రహ్మాండమగు రాజ్యాంగపు మార్పు ప్రపంచ చారిత్రమున నెవరైన వినియుండిరా? అంతకంటె విషమసమయమేదైన నుండగలదా? అయినను, ఒక్కరాత్రిలో బ్రిటిషు ప్రభుత్వం ఆ మార్పునకు సిద్ధపడ లేదా? కేంద్రమున స్వతంత్రమగు జాతీయ ప్రభుత్వము నేర్పరుపవలెనని భారతీయులు గోరుచున్నమార్పు, అంతకంటె పెద్దదా? అపుడులేని విషమ పరిస్థితులు, చిక్కులు, ఇపుడేమి వచ్చినవి. ఇపుడుగూడ, బ్రిటిషుప్రభుత్వము తనకుగావలసిన రాజ్యాంగపు మార్పుల నెన్నిటినో క్షణకాలములో గావించుకొనుటలేదా? అట్టిచో, భారతరాజ్యాంగ చట్టమును సవరించుటకుగల కష్టమేమి?

ఇంతకాలము ఆగిన భారతీయులు సంగ్రామాంతరము వరకు ఏల ఆగరాదని క్రిప్సుగారు అడుగు ప్రశ్నయం దర్థము గనుపించదు. ఇతరులైనచో "మేము మీ వాగ్దానముల నింతవరకును నమ్ముచుంటిమి. కాని మీ వాగ్దానము లొకతీరుగను చర్యలు మరియొకతీరుగను వుంటున్నవి. మీ "ప్రామిసరీ నోటుతో" మాకు పని లేదు. మా స్వాతంత్ర్యము మా కిపుడు ఇచ్చివేయవలసినదే" నని జవాబు చెప్పవచ్చును. కాని కాంగ్రెసు నాయకు లట్లునుట లేదు. బ్రిటనుకంటె గూడ--భారతీయులు ఘాసిజము నాజీజముల నిర్మూలించుటకు వాంఛించుచున్నారు. అందుకు అవసర మగు సంగ్రామోత్సాహమును ప్రజలలో నుద్భవింప జేయుటకుగాను భారత స్వాతంత్ర్యమును తక్షణమే యొసగవలెనని కాంగ్రెసు కోరుచున్నది. దాస్యశృంఖలా బద్ధమగు భారతజాతి శత్రునిర్మూలనకు తోడ్పడగలదని తలచుట—యెంత అవ్యక్తమో బ్రిటిషు అమెరికను నాయకులు గుర్తింపజాలకుండుట చాల ఆశ్చర్యకరముగ నున్నది. అందుచే సర్ స్టాఫర్డుగా రిట్టి హాస్యాస్పదమగు ప్రచారమును విరమించి, మిత్రమండలివిజయసాధక మగు భారత ప్రజాబాహుళ్యపు సహాయమును సాధించుటకుగాను భారతస్వాతంత్ర్యము నంగీకరించునటుల బ్రిటిషు ప్రభుత్వ వైఖరిని మార్చుటకు తమ ప్రతిభావిశేషముల నుపయోగించుటుచితము.

స్టాలిన్‌గ్రాడుకు 75 మైళ్లదూరంలో జర్మనుసేన

కాకససులో పర్వతశ్రేణిని జర్మనులు సమీపించుట

మెయికోప్ పెట్రోలుగనులకును నల్లసముద్రపు రేవులకును అపాయము

రష్యనులు పెద్దయెత్తున ఇంకను తిరుగుదాడి ప్రారంభించలేదు

లండను, ఆగస్టు 6:—

కాకససు ఉత్తరభాగమునకును దక్షిణభాగమునకును మధ్య సరిహద్దుగా నున్న కాకససు పర్వతపంక్తులకు సమీపమున నున్న క్యూబానునది భాగమువరకు జర్మనులు త్రోసుకొనివచ్చిరి. కాకససు ఉత్తరభాగములో పెట్రోలు గనులకు నిలయమగు మెయికోపువద్దను, కాస్పదారువద్దను పోరాటము జరుగుచున్నదని విచీరేడియో వృత్తాంతములో కలదు. నల్లసముద్ర రేవులగు నవారాసిస్కు టువప్సేలకు అపాయ మేర్పడుచున్నది.

స్టాలినుగ్రాడు రంగంలో జర్మనుసేనలు స్టాలినుగ్రాడు పట్టణమునకు ఒకచోట 95 మైళ్లదూరమునను మరియొకచోట 75 మైళ్లదూరమునను నున్నట్లు వార్త వచ్చినది.

ఉత్తరకాకససురంగం

లండను, ఆగస్టు 6:—

కాకససు ఉత్తరభాగములో వారాషిలావ్సుకు దగ్గర క్యూబానదిని జర్మనులు చేరుకొనిరి. ఈనదీభాగము కాకససు పర్వతపంక్తికి సమీపము.

మెయికోప్‌వద్ద పోరాటము

క్యూబాకనదీ ప్రాంతమునకు ముఖ్యపట్టణమగు క్రాస్నోడారును, పెట్రోలుగనులుగల మెయికోపుప్రదేశమును రక్షించుచున్న రష్యనుసేనలతో జర్మనుసేనలు యుద్ధము ప్రారంభించినట్లు విచీరేడియో ప్రకటించెను.

నల్లసముద్రపురేవుల కపాయము

మాస్కో, ఆగస్టు 6:—

క్యూబాకనదీప్రాంతములో గల రష్యనుసేనను వాకబాకగారి జర్మనుసేన క్రమముగా నల్లసముద్రతీరమువరకు పడమరగా తరుముచున్నది. కనుక నల్లసముద్రతీరమునున్న నవరాసిస్కుటుప్సేలను జర్మనులు పట్టుకొనుట కుద్దేశించుచున్నారని చెప్పవచ్చును.

జర్మనుల సంకల్పము

ఈప్రాంతంలో రాస్టాఫ్ - బాకూరైలు మార్గమునకు తూర్పుగానున్న,రష్యనుసైన్యముయొక్క కుడిభాగముపై, జర్మనుసేన లతి తీక్ష్ణముగా విజృంభించుచున్నవి. ఈ భాగములో గల రష్యనుసేనతోసహా క్యూబాకప్రాంతములోనున్న యావత్తు రష్యనుసైన్యమును చుట్టుముట్టుట జర్మనుసేనాని యసవాకబాకగారి సంకల్పమైయున్నది.

క్యూబానునదికిఉత్తరమున యుద్ధము

ఉత్తరకాకససురంగంలో ఇతరవిశేషములేమనగా:— బయలయాగ్లినాకు దక్షిణమున రష్యనుసేన, ఇంకను దక్షిణముగా వెనుకకుతగ్గుటవల్ల తూర్పునుండి పడమరగా దాడిసాగించుచున్న జర్మనుసేన ముందుకు పోవుటకు సందు ఏర్పడినది.

టిఖారెట్స్కుకు అపాయము హెచ్చినది

కుర్చెవస్కయాకు బయలాగ్లినాకు దక్షిణమునున్న జర్మనుసేనలు క్యూబానునదికి కొంచెము ఉత్తరమున నున్న టిఖారెట్స్కపై పునకు నడచుచున్నవి. టిఖారెట్స్కు నుండి నల్లసముద్రపురేవులకు మంచి రైలు మార్గములు కలవు.

ఉత్తరకాకససురంగంలో జరుగుచున్న యుద్ధము రెండుగా విభజించవచ్చును - క్యూబానునదికి ఉత్తరమున కుర్చెవస్కయా బయలయాగ్లినా టిఖారెట్స్కు మొదలగు ప్రదేశములలో జరుగుచున్నయుద్ధము, క్యూబానునదికి దక్షిణమున మెయికోపు పెట్రోలు గనులకొరకు నల్లసముద్రపు రేవులగు నవరాసిస్కుటు యెప్సేలకొరకు జరుగుచున్నయుద్ధము.

రంగముయొక్క ఉత్తరభాగమున కుర్చెవస్కయాకును క్యూబాకనదికిని మధ్య రష్యను లింకను ధైర్యముగా పోరుచున్నారు.

రష్యనులు తిరుగుదాడి ప్రారంభించలేదు

క్యూబాకనదీప్రాంతయుద్ధరంగము నూరు మైళ్లపొడుగున నున్నదికాని దాని పెడల్పు 50 మైళ్లు మాత్రమే. పెడల్పు తక్కువగుట వల్ల రష్యనులు తిరుగుదాడులు సాగించి జర్మనుసేనలను హతముచేయుటకు మంచి వీలున్నది. కాని ఇంకను రష్యనులు గొప్ప యెత్తున ఈ ప్రయత్నము ప్రారంభించలేదు.

జర్మనువిమానదళముల రాక

క్రిమియానుండి జర్మను విమానదళములు విశేషముగా ఉత్తరకాకససుకు వచ్చుచున్నవి.

జర్మనుసైనికనష్టము

జర్మనులు పురోగమనము సలుపగలిగినంత మాత్రమున వారిసైనికనష్టము తక్కువగా నున్నదని భావించరాదు. ఆరుఫర్లాంగులు ముందుకు పోవులోగా 1500 మంది జర్మను సైనికులు నిహతులైరి. కొన్నిడజన్ల జర్మను లారీలు భస్మమయ్యెను.

రష్యను ప్రకటన

బయలయాగ్లినా కుర్చెవస్కయాలకు దక్షిణమున యుద్ధముసాగుచున్నట్లు రష్యను సయినిక ప్రకటన తెలుపుచున్నది.

స్టాలిన్గ్రాడురంగం

లండను, ఆగస్టు 6:—

సిమిలియాన్స్కయానుండి జర్మనులు 50 మైళ్లు ముందుకు తోసుకొనివచ్చిరి. అనగా గొప్పటాంకు నిర్మాణకేంద్రమగు స్టాలిన్గ్రాడు పట్టణమునకు సుమారు 50 మైళ్లదూరములో నున్నారు.

సిమిలియాన్స్కయా నుండి ఈ రాస్యముగా ఒక జర్మను సేన వచ్చుచుండగా, క్లెట్స్కయానుండి మరొక జర్మను సేన ఆగ్నేయముగా స్టాలిన్గ్రాడును సమీపింపజూచుచున్నది.

క్లెట్స్కయావద్ద నున్న జర్మను సేన స్టాలిన్గ్రాడుకు 70మయిళ్లదూరమున నున్నది.

స్టాలిన్గ్రాడు పట్టుకొను ప్రయత్నమును జర్మనులు తీవ్రతర మొనరించిరని దీనినిబట్టి విశదమగును.

కాటల్నికావోవద్ద టాంకుయుద్ధం

సిమిలియాన్స్కయా-స్టాలిన్ గ్రాడు రయిలుమార్గమున నున్న కాటల్నికావో వద్ద రెండు రోజులక్రిందటనే జర్మనులు గొప్ప యుద్ధము బయలుదేరదీసిరి. ఇచ్చట ఈ రైలుమార్గమునకు, డానునదికిని మధ్యగల దూరము చాలా స్వల్పము. 15 మైళ్లు మాత్రమే. జర్మను బలాధిక్యతవల్ల ఈ చుట్టుప్రక్కల రష్యను తిరోగమనము తప్పలేదు. కాటల్నికావోవద్ద భీషణమగు టాంకుయుద్ధము జరుగుచున్నది.

ఈ రైలు మార్గమును దాటిన తర్వాత వాల్గానదివరకును నేల సమముగా నుండి జర్మను పురోగమనమునకు అనుకూలముగా నున్నది. స్టాలిన్గ్రాడు వాల్గానదీతీర పట్టణము.

క్లెట్స్కయావద్ద రష్యనుల స్థయిర్యం

క్లెట్స్కయాపైన జర్మనుల వత్తిడి నానాటికి హెచ్చుచున్నది. జర్మనులు ఊపిరి సలుపకుండ దాడులు సలుపుచున్నను రష్యనులు కొంచెమైనను చలించుటలేదు. జర్మను లిచ్చట తమ విమానబలమును హెచ్చించుకొనుచున్నారు.

కత్తెర వ్యూహము

రెండు పైపులనుండిఅనగా సిమిలియాన్స్కయా నుండి క్లెట్స్కయా నుండి కత్తెర వ్యూహముగా వచ్చి స్టాలిన్గ్రాడువద్ద కలసికొనుటకు జర్మనులు చూచుచున్నారు.

ఒకచోట టాంకు యుద్ధములో రష్యనులదే విజయము చేకూరెను.

రష్యను ప్రకటన

స్టాలిన్గ్రాడు రంగంలో క్లెట్స్కయా కాటల్నికావోల దగ్గర పోరు ఘోరముగా నున్నట్లు రష్యను సైనికప్రకటనలోకలదు.

శత్రుసైనిక విమానములు ధ్వంసమగుట

మాస్కో, ఆగస్టు 6:—

సైనికులతో నిండిన 10 జర్మను జంకరు విమానములు దిగుచుండగా రష్యను సైనికులటగాయించి ఆరు విమానములను కాల్చివేసిరి. మరి మూడింటినిపాడుచేసిరి. వాటిలోనున్న సైనికులను కొందరిని పరిమార్చిరి. మిగతశత్రుసైనికులుపైలటులుగాచిక్కిరి.విమానములపై కొనితెచ్చి తమ సైనికులను రష్యనుసేనల వెనుకభాగమున దింపు జర్మనుల ప్రయత్నము ఈ విధముగా భగ్నమైనట్లు రష్యను సైనికప్రకటనలో కలదు.

కియాంగ్సీలో చైనావారి పురోగమనం

జపాను రైల్వేపట్టణాలకు ఉపద్రవం

లించ్వాను మీద చుంకింగ్ సేనల దాడి

చుంకింగు, ఆగస్టు 6:—

నేటి (గురువారం) అధికార చైనీయ ప్రకటన యిట్లు తెలుపుచున్నది:—

తూర్పు కియాంగ్సీలో నాంచాంగుకు సుమారు 40 మైళ్ల తూర్పుగా యుకాంగుకు దక్షిణమున జపానీయ స్థావరాలమీద చైనా సేనలు ఉద్ధృతముగా దాడిసాగించుచున్నవి. సిన్‌నది ఒడ్డునుండి చైనీయులు నదిలోని శత్రు రవాణానావల మూడింటిని ధ్వంసం చేసి అక్కడి జపానీయులను ఎడతెగక చీదర పరుస్తున్నారు.

లించ్వానును చుట్టివేసియున్న చైనీయులు నగరముపై పోటును సాగిస్తున్నారు. లించ్వానుకు ఆగ్నేయముగా హువానులో గల కొద్దిసంఖ్యజపానీయులు లక్కడ తీవ్ర ప్రతిఘటన నొసగుతూ పోరాడుతున్నారు.

క్వాయికిని ముట్టడించటానికి దాడి జరుపుచున్న చైనీయ సేనలు నగరమునకు మూడుమైళ్లదూరమునకు చేరుకొన్నవి. జపానీయులు రెండు శాఖలుగా తిరుగుదాడులు చేస్తున్నారు. ఇక్కడ ఘోరయుద్ధము జరుగుచున్నది.

టంగ్‌సియాంగుమీద దాడిచెడలుచున్న చైనాసేనలు ఆనగరానికి 7 మైళ్లదూరమునకు చేరుకొన్నవి. చియాంకియాంగు రాష్ట్రంలో చుషీనుకు దక్షిణంగా గల సుయిచాంగును చైనీయులు ఆగస్టు 3వ తేదీని మరల పట్టుకొనిరి.

లిషూయీనుండి పశ్చిమంగా త్రోసుకొనివస్తున్న జపానీయులకు చైనాసేనలతిరుగు దాడులవల్ల విశేషనష్టంకలిగెను. ఈలోగా లిషూయీకి పశ్చిమంగా గల సున్యాంగును జపానీయులు పట్టుకొని నైరృతిగా ముందుకు సాగుచున్నారు. ఇక్కడ పోరు సాగుచున్నది.

కియాంగ్సీలో చైనీయ విజృంభణ

బొంబాయి, ఆగస్టు 6:—

చైనా తూర్పు కియాంగ్సీ రాష్ట్రంలో శత్రువళమున నుండి క్వాయికీ, టంగ్‌షాన్ అను రైల్వే పట్టణాలమీద చైనీయులు దెబ్బ తీయుచున్నారు. వారు యీ రెండు స్థలాలకు దగ్గరగా సమీపించియున్నారని చైనీయ సైనికాధికారి పత్రికాగోష్ఠిలో తెలిపెను. చైనీయులు లించ్వాను కూడా ముట్టడిస్తున్నారని యితడు తెలిపెను.

లించ్వాను ముట్టడి

కియాంగ్సీరాష్ట్రంలో లించ్వాను పట్టణమును చుట్టుముట్టిన చైనాసేనలు సోమవారం నాడు ఆ నగరంమీద ఉద్ధృతముగా పోటును ప్రారంభించెనని నిన్నరాత్రి వెలువడిన చైనీయ ప్రకటన తెలుపుచున్నది. అమెరికను విమానబలము సాహాయ్యంతో చైనీయులు నగరమును దక్షిణము పశ్చిమదిశలనుండి ముట్టడించిరి. ఈలోగా మరొక చైనీయదళము లించ్వానుకు ఆగ్నేయముగా నున్న హువాను పట్టణంమీద దాడిచెడలెను. చీకటి పడకపూర్వం చైనీయులాపట్టణమును పట్టుకొనిరి.

రేవుపట్టణమగు వెంచోమీద చైనీయులు దాడి జరుపుతుండగనే జపానీయులు చెకియాంగు రాష్ట్రమును కడుతూర్పుగా నుండు సున్యాంగు నగరమును ఆక్రమించుకొనిరి.

రెండు జపానీయ డివిజనులు ఇండో-చైనా చేరినట్లు తెలుపబడుచున్నది. ఈ సేనలతో కలిసి ఇండో-చైనాలో మొత్తం మీద సుమారు 4 డివిజనులు లేక 1 లక్ష మంది యున్నారు.

ఈ జిప్టులో ఏమి జరుగుచున్నది?

ఉభయపక్షములకు టాంకులు సేనలు వచ్చుచున్నవి

కైరో, ఆగస్టు 6:—

రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

శత్రు సన్నాహములు

"ఇటాలియను సైనికులు దక్షిణ ఇటలీ నుండి లిబియాలోని ట్రిపోలీకి వచ్చుచున్నారు. అచ్చటినుండి ఈజిప్టు రంగమును చేరుకొనుచున్నారు.

క్రీటునుండి జర్మనుసేనయు, టాంకులను బోట్లపైనను టాంకులపైనను టోబ్రూకుకు వచ్చుచున్నవి. కొంత జర్మను సేనను విమానములపై తీసికొనివచ్చుచున్నారు. ఈజిప్టులో జర్మను సైనికసమష్టి మధికమగుటచేత క్రొత్త సేనవచ్చినగాని వారు పోరాటము కొనసాగింపజాలరు.

అలామీన్ ప్రాంతయుద్ధరంగంలో జర్మనుసేనలు ఒక్క అడుగైన వెనుకకు వేయగూడదని రోమెల్‌గారాజ్ఞాపించిరి.

బ్రిటిషు సన్నాహములు

బ్రిటిషువారికిని, అధికముగా సైన్యములు వచ్చుచున్నవి. అమితవేగముగ బ్రిటిషు టాంకుల సంఖ్యహెచ్చినది. శత్రుటాంకులను భేదించి పేరుగణించిన ఫిరంగులనేకము వచ్చినవి. 6 పౌండ్ల గుండ్లను ఇవి ప్రేల్చి ఎటువంటి బలమైన శత్రుటాంకునైనను చెదరగొట్టగలవు.

నగరానికి ఆహారపదార్థాలు

చెన్నపురి, ఆగస్టు 7:—

మేయరు శ్రీ వి. చక్రయ్య చెట్టిగారి అధ్యక్షతను నిన్న సాయంత్రం జరిగిన కార్పొరేషను ప్రత్యేకసమావేశంలో నగరంలో ప్రజలకు ఆహారపదార్థాలు నిలవచేసి అమ్మటానికి 25 లక్షలు ప్రభుత్వం బుణం ఇప్పించాలనే తీర్మానం సభవారామోదించారు. సరఫరా సరిగా జరగటానికి వాడుకదార్లు వర్తకులుగల ఒక సంఘాన్ని నియమించగోరారు. శ్రీ ఎ. ఆర్. వెంకటాచార్యగారు సభ్యత్వ ప్రమాణము గైకొన్నారు.

టి. యు. సి. యస్. సరఫరా చాలటం లేదనీ, బీదలకు సరిగా ఆహారపదార్థాలందజెయ్యాలనే సవరణ ప్రతిపాదించబడి ఆమోదించబడింది.

తీర్మానాలు స్పష్టంగాలేవనీ అవి ప్రభుత్వం నిరాకరించినా నిరాకరించవచ్చుననీ కమిషనరు చెప్పారు.

ఇందు విపరీతమేమీలేదని మేయరు చెప్పారు. సభ అంతటితో ముగిసింది.

ప్రకటన

శ్రీ సింహాచలందేవస్థానం యిలాకా పుట్టుకొప్పుల బంగళాలో స్వ 1351 ఫసలీలో జమ వచ్చిన 4413 పౌనల జుట్టు తే7-9-42ది సోమవారం సింహాచలం కోవెల ఆఫీసులో మధ్యాహ్నము 4 గంటలకు బహిరంగముగా వేలంవేయబడును.

బెంగాలునాగపూరురైల్వేలైనులో నున్న సింహాచలంస్టేషనుకు వూరు 8 మైళ్లదూరము. వివరములు తెలుసుకొనగోరువారు శ్రీసింహాచలం దేవస్థానం టెంపిల్ అమిన్ గారిని వారి తెలుసుకొనగలరు.

(Sd) K. N. Anantharaman,
ఎస్టేటు మేనేజరు, విజయనగరం.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నోటీసు

పదిమందికంటె తక్కువగాలేని సమూహమున ప్రయాణముచేయు విద్యార్థులకు, స్కూలుపిల్లలకు తక్కువ చార్జీ.

ప్రస్తుతపు 84 నెంబరు పైంటేబిలు 168-వ పేజి, 11-వ సీరియల్‌లో కనుబడు యీ రైల్వేవారి కన్సెషను 1942 ఆగస్టు 15-వ తేదీనుండి, యుద్ధకాల పర్యంతము నిలిపివేయబడును.

చంటిబిడ్డల క్షేమములో—

!

'స్వామీస్ బాలజీవన్'

ఎన్నడూ మరువరాని మహాప్రసాదము

స్వామీస్ బాలజీవన్

అశ్విన్‌కుమార్ ఫార్మసీ, నర్సాపురం.

ఔ॥ రు 0-6-0
4ఔ॥ రు 1-4-0



మరియు దిగువనగోటగూడ దొరకును.

మహమ్మద్ యిబ్రహీం అండ్ కంపెనీ,
2/18 సి, మౌంటురోడు & 26, 27 రత్తన్ బజారు, మద్రాసు.

న్యూ గ్లోబ్ New Globe
ఆగస్టు 8-వ తేది ఆదివారంనుంచి రోజు 3 ఆటలు. మ॥ 3, 6-15, 9-30 లకు 9-8-42 శనివారం ఉ॥ 10 ॥ ప్రదర్శనము
ఈ సంవత్సరపు చిత్రము లన్నిటిలో గొప్ప చిత్రముగా పరిగణింపబడి, బహుమతి బడసినది
"HOW GREEN WAS MY VALLEY"
20th Centuty Fox వారిచే విడుదలచేయబడినది.
Walter PIDGEON...MaureenO' HRA
ఇందు నటించిరి
ఈ తరుణమును పోగొట్టుకొనకుడు.
ఫ్రీ లిస్టులు, కాంప్లిమెంటరీలు పూర్తిగా నిలిపివేయబడును.

భగవద్గీత - బైబిల్ - కొరాను
సైజు 1018 పుటలు రెండవ ముద్రణము.
శ్యామికో బైండు. రూ. 4-0-0
మహాపురుషుల జీవితములు ,, 2-0-0
శ్రీ కృష్ణనైవేద్యవరోదము ,, 2-0-0
మూడు బుక్సొకటిగానువారికి రు. 6-0-0 మాత్రమే పోస్టేజి రు. 1-0-0 వేరు.
వి. వి. రత్నశర్మ, దుర్గాగ్రహారం, బెజవాడ.

మదనకామేశ్వరలేహ్యం

మేహము, శిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రమును వారించి మిక్కిలివీర్యవృద్ధిని బలమును ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బి రు. 1/4
వి. పి. రు 0-7-0 క్యాట్లాగు యుచితము.
పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

Rs. 5000 REWARD

దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది. రసవిషాదులు చేర్పక కస్తూరి, బంగారు, హిమాలయ పర్వత వనమూలికలతో ముఖలితనము లోకములో లేకుండ చేయుటకు, వీర్యపటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహాయోగరాజము నెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి.
గుణములేనిచో డబ్బు వాపసుచేయుదుము. గంటలో వీర్యవృద్ధి పట్టిపరచి ఉల్లాసము కలిగించును. 60 మాత్రలు రు. 5, పూర్తిబలం పెంపొంద క్రీసు రు. 3 పోస్టు (పైపూతకు)
Dr. A. S. Murthy, Chicacole.

ఆంధ్రదేశంలోని స్థానికసంస్థలు

మ॥ గో॥ జిల్లాబోర్డు

(మా విలేఖరుల వద్దనుండి)

ఏలూరు, ఆగస్టు 4:—

మొన్నటిదినం జరిగిన మ॥గో॥ జిల్లాబోర్డు సమావేశంలో ప్రస్తుతం కరువు పరిస్థితులననుసరించి బోర్డు ఆఫీసు సిబ్బందికి 2 నెలల జీతము నౌకరులకు 3 నెలలజీతం అడ్వాన్సుగ ఇచ్చుటకును సైటువాచర్లకు మసాల్జీలకు కూడ కరువుబత్తా ఇచ్చుటకును తీర్మానము గావింపబడెను.

చిత్తూరు జిల్లాబోర్డు

చిత్తూరు, జూలై 31:—

విద్యపన్నును అధికము చేయవలయు నని ప్రభుత్వమువారు గావించిన సూచనపై మొన్న జరిగిన జిల్లాబోర్డుసమావేశంలో చర్చ జరిగెను. ప్రస్తుత పరిస్థితులలో పన్నులను హెచ్చించుట ఉచితము కాదనియు, ప్రభుత్వమువారే ఈ ఆదనపు ఖర్చులను భరించవలెననియు, ప్రభుత్వం ఈ సూచన అంగీకరింపనిచో సభ్యులు రాజీనామా ఇవ్వ సిద్ధంగ వున్నారనియు ఏకగ్రీవంగ ఒక తీర్మానం ఆమోదింపబడెను.

కడప జిల్లాబోర్డు

కడప, ఆగస్టు 1:—

ఈమారు కడపజిల్లా కోడూరు గ్రామములో శ్రీమతి కే. రామసుబ్బమ్మగారి అధ్యక్షతక్రింద జరిగిన జిల్లాబోర్డు సమావేశములో బజ్వెలు, సిద్ధవటము, పులివెందుల పంచాయతీబోర్డులను రద్దుచేయకూడదనియు; సుందుపల్లె, బ్రాహ్మణపల్లె గ్రామములలో నుండు రూరల్ హెల్త్ సెంటర్లలను ఆయుర్వేద ఔషధశాలలుగా మార్చుటకు ప్రభుత్వమువారు అనుమతి యివ్వవలెననియు, విద్యాశాఖకై పన్ను ఎక్కువచేయకనే ప్రాథమిక ఉపాధ్యాయుల జీతముల అలవెన్సు ఇచ్చుటకు సమ్మతించుచున్నామనియు మొదలగు ముఖ్య తీర్మానములు బోర్డువారు అంగీకరించి. (స్వ. వి.)

గుంటూరు మునిసిపాలిటి

గుంటూరు, ఆగస్టు 1:—

గుంటూరు పురపాలక సంఘపు అవసర సమావేశము 30-1-42 తేదీన శ్రీ రా॥ బి॥ తెల్లాకుల జాలయ్యగారి అగ్యక్షతక్రింద సమావేశమయ్యెను.

గుంటూరు పురపాలక సంఘపు నివేదిక (1941-42) యేకగ్రీవముగా ఈ క్రిందితీర్మానములకు లోబడి ఆమోదింపబడెను.

పురపాలక సంఘపు ఆరోగ్యశాఖ వారు సంతృప్తికరముగా పని చేయు లేదనియు, స్యానిటరీ ఇన్‌స్పెక్టరు వారి పని సరిగా నిరవేర్చుడము లేదనియు, పట్టణం చక్కని ఆరోగ్యస్థితిలో లేదనియు, హెల్తు ఆఫీసరు శ్రీ అప్పగిరిఅయ్యర్ తగినచర్య తీసుకొని పట్టణపు ప్రజారోగ్యమును కాపాడవలెనని కోరబడెను.

మరియు ఇంజనీయరింగు శాఖవారు సరిగా పనిచేయుడము లేదనియు, ఇంజనీయరుగారు తగినశ్రద్ధ తీసుకొని తమ సిబ్బందితో పని సరిగా చేయించవలెననియు, పాకీ వాండ్ల (కాలనీ) గృహముల సరిగా కట్టించలేదనియు, అందువలన ప్రభుత్వమువారు తగినచర్య ఇంజనీయరింగు శాఖవారిమీద తీసుకొనవలె నని కోరబడెను.

శ్రీ కమిషనరుగారు ఇంజనీయరింగు ప్రజారోగ్య శాఖవారిని పనిచేయునట్లు చూడవలెనని కోరబడిరి.

తరువాత సభనుండి చేర్మన్, వైసుచేర్మెను గాళ్లు వెళ్లిరి. శ్రీయుత వడ్డూరి వెంకటప్పయ్యనాయుడుగారు అగ్యక్షత వహించిరి.

శ్రీ తెల్లాకుల జాలయ్య పరిపాలన అభినందించుచు, వారితో కలసి పనిచేసిన శ్రీ పాత్తూరి వెంకటప్పయ్య పంతులు (వైసు వైర్మెను), కమిషనరు శ్రీ కె. రామకృష్ణయ్య చౌదరిగారిని అభినందించిరి. (స్వ. వి.)

గుంటూరు, ఆగస్టు 2:—

గుంటూరు పురపాలకసంఘపు అత్యవసర సమావేశము నిన్నసాయంకాలము జరుపబడెను.

కమిషనరు శ్రీయుత కె. రామకృష్ణయ్య చౌదరిగారి బదలీ ఉత్తరవు రద్దుచేయవలెనని ప్రభుత్వమును కోరుచు తీర్మానింపబడెను.

ఈ ఉత్తరువును రద్దుచేయించుటకై శ్రీయుతులు రా॥ బి॥ జాలయ్య, పాత్తూరు వెంకటప్పయ్య, పి. సుబ్బయ్య, మహమ్మద్ ఇస్మాయిల్ గార్లును, ప్రభుత్వపు ఉద్యోగుల దగ్గరవెళ్లి, తగినచర్య తీసుకొనుటకు అధికార మివ్వబడెను. (స్వ. వి.)

అనంతపురం మునిసిపాలిటి

(స్వకీయవిలేఖరి)

అనంతపురం, ఆగస్టు 1:—

అనంతపురం మునిసిపల్ కౌన్సిలువారు మొన్నసాయంకాలం రహిమతుల్లాసాహెబ్ గారి అగ్యక్షతక్రింద అవసర సమావేశము జరిపి, 1942-43 సంవత్సరపు బడ్జెటు సరిపుచ్చుకారణముతో మునిసిపల్ కమిషనరుగారి సూచనమేరకు ఇంటిను స్థలను నూటికి నాలుగువంతున అధికము చేయుటకు ఏకగ్రీవముగా ఆమోదించిరి. ఆస్తిపన్నుపై 2%న్ను లైటింగు టాక్సుపై 2%న్ను అధికముచేసి నందున ప్రకృతమున్న 14 2.3% పన్ను 18 2/3%కు హెచ్చించినట్లాయెను. ఈఆదనపుపన్ను 1943 ఏప్రేలునెలనుండి అమలుకు తెత్తురట.

పరిపాలన నివేదిక

కౌన్సిలువారు మరల నిన్నసాయంకాలం సమావేశమై 1941-42సంవత్సరపు పరిపాలనా నివేదికను చర్చించి పట్టణంలో దుమ్ములేని రోడ్లనువేసి అభివృద్ధిపరచుటకు పదహారు వేల రూపాయలు కర్చుపెట్టి బిటుమిన్ రోడ్లను వేయించినను రోడ్లపరిస్థితి అధ్వాన్నముగా నున్నదనియు, ఈవిషయము ప్రభుత్వమువారు విచారించి తగు చర్యకై కొనవలెననియు తీర్మానింపబడెను.

మునిసిపల్ అధికారములోని చిన్న ఉద్యోగులకు ఈనెలనుండి ఒక రూపాయ డియర్‌నెస్ అలవెన్సు ఇచ్చుటకు అంగీకరింపబడెను.

కాకినాడ మునిసిపాలిటి

కాకినాడ, ఆగస్టు 1:—

శ్రీ చావలి రామసోమయాజులు గారి యగ్యక్షతక్రింద నిన్న సాయంకాలము మ్యునిసిపలుకౌన్సిలు సమావేశమయ్యెను. బడ్జెటులో లోటు రు 18,900 తీర్చుటకు అధికంగా వైటింగుటాక్సు విధించమని ప్రభుత్వమువారు సూచించిన ప్రకారం ప్రస్తుత పరిస్థితులలో చేయుటకు వీలులేదని కౌన్సిలు తీర్మానించెను. ఆ నష్టము పూడ్చుటకు ఎలెక్ట్రిసిటీలో ఖర్చులు ప్రభుత్వము తో రాయబారము జరిపి తగ్గించుకొనెదమనిరి.

కౌన్సిలు కోరిన లక్షరూపాయల గ్రాంటు యివ్వ నిరాకరిస్తూ, లక్ష రూపాయలు బదులు కోరినచో ఆలోచించెదమని తెలియజేస్తూ, బడ్జెటులో నష్టము భర్తీచేయుటకు ఆస్తిపన్ను హెచ్చించవలసినదిగా సూచిస్తూ పంపిన జి. ఓ. ఫైనాన్సుకమిటీవారి విచారణకు పంపబడెను.

"ములుకుట్ల మహాలక్ష్మమ్మ ఎన్‌డోమెంటు" అను పేరుతో వున్న శిశుసంరక్షణాలయమును పోషించుటకు శ్రీ॥ శే॥ ములుకుట్ల అచ్యుతరామయ్యగారిచే వ్రాయబడిన బిల్లు ననుసరించి ట్రస్టును (సాలీవారు 2000 వచ్చేది) కౌన్సిలువారంగీకరించిరి.

రెండవ బీచిరోడ్డు నిర్మించే నిమిత్తము కౌన్సిలువారు ప్లానులు ఎస్టిమేట్లు తయారు చేయించుటకు ఓవర్సీయరును నియమించుటకు తీర్మానించిరి. (స్వ. వి.)

రాజమండ్రి మునిసిపాలిటి

రాజమహేంద్రవరం, ఆగస్టు 2:—

అక్టోబరు 16వ తేదినుండి ఓయిలు సప్లయి చేయలేమని బర్మాషెల్లుకంపెనీవారు స్థానిక ఎలక్ట్రిక్కు కార్పరేషనువారికి నోటీసు యివ్వగా కార్పరేషనువారు ఎలక్ట్రిక్కు సప్లయి రాజమహేంద్రవర పట్టణమునకు చాలా అవసరమనియు, లేనిచో కుళాయిలు, దీపములు ఆగిపోవుననియు, రాజమహేంద్రవరపట్టణమునకు ఎలక్ట్రిక్కు సప్లయి ఎసెన్షియల్ సర్వీసుగా పరిగణింపమనియు దొరతనమువారిని కోరుచు ఉత్తరము వ్రాసిరి. ఈ ఉత్తరము నకలును మునిసిపాలిటీవారికి పంపిరి. కార్పొరేషనువారి సలహాను అంగీకరింపమని దొరతనమువారిని కోరుచు కౌన్సిలువారు తీర్మానించిరి. (స్వ. వి.)

కడప మునిసిపాలిటి

కడప, ఆగస్టు 1:—

నిన్నటిదినం సాయంకాలము మునిసిపల్ చేర్‌మెన్ గారైన రావు సాహెబ్ పి. శేషయ్య శ్రేష్ఠిగారి అగ్యక్షతక్రింద కూడిన మునిసిపల్ సమావేశములో పట్టణమునకు ఉత్తరభాగమున నివసించువారికి తగు వైద్యసహాయ మొనర్చుటకు ఒక ఆయుర్వేద వైద్యశాలను స్థాపించవలెనని ప్రభుత్వము వారిని కోరుచూ తీర్మానము ఆమోదింపబడెను. కలరాను నివారించుటకై ప్రత్యేక సిబ్బందిని కూడ కౌన్సిలువారు మంజూరు చేసిరి. (స్వ. వి.)

వినయాశ్రమము - శ్రీ బిర్లాగారి విరాళము

నిడుబ్రోలు, జూలై 30:—

వినయాశ్రమములో జరుగుచున్న పరిశ్రమల సహాయార్థము వింశతిగా రు 1000 శ్రీ ఘనశ్యామదాసు బిర్లా (డిల్లీ) గారు ఆశ్రమమునకు యిచ్చిరి. (స్వ. వి.)

ఆంధ్రదేశంలో కలరా

కడపజిల్లా

(మా విలేఖరులవద్దనుండి)

కడప, ఆగస్టు 4:—

ఈ జిల్లాలో కలరా కొద్ది కొద్దిగా హెచ్చుచున్నది. అధికారులకు చేరిన రిపోర్టులవల్ల ఈనెల 1 తేదితో అంత్యమగు వారములో కడపతాలూకాలో 72 మందికి కలరా తగిలినదనియు, అందులో 30 మంది చనిపోయిరనియు, సిద్ధవటముతాలూకాలో 63 మందికి కలరా తగిలినదనియు, అందులో 38 మంది చనిపోయిరనియు, ప్రొద్దుటూరు తాలూకాలో 58 మందికి తగిలినదనియు అందులో 32 మంది చనిపోయిరనియు, జమ్మలమడుగు తాలూకాలో 56 మందికి తగిలినదనియు అందులో 24 మంది చనిపోయిరనియు, కమలాపురం తాలూకాలో 46 మందికి తగిలినదనియు అందులో 18 మంది చనిపోయిరనియు, పులివెందులతాలూకాలో 45 మందికి తగిలినదనియు, అందులో 22 మంది చనిపోయిరనియు, బద్వేలు తాలూకాలో 46 మందికి తగిలినదనియు అందులో 26 మంది చనిపోయిరనియు, రాజంపేట తాలూకాలో 7 మందికి తగిలినదనియు అందులో 6గురు మరణించిరనియు తెలియుచున్నది.

ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు, ఆగస్టు 2:— ఈ మునిసిపాలిటీలోను చుట్టుపట్ల గ్రామములలోను కలరా తగ్గినట్లు వర్తమానములు వచ్చుచున్నవి. జూలై మాసాంతమువరకు యీ గ్రామములో కలరా సోకినవారిసంఖ్య 92, అందులో మరణములు 30. దాదాపు 15000 మందికి సూదిమందు వేయబడినట్లు తెలియుచున్నది. (స్వ. వి.)

ధర్మవరంతాలూకా

ధర్మవరం, ఆగస్టు 2:—

వారమునుదినములనుండి కలరా తీవ్రతతగ్గిపోయినది. దినదినము ఒకటి రెండు కేసులు మాత్రమగుచున్నవి, మరణములుకూడ తక్కువే. కాని మరణము సంభవించుచూ కలరా సోకిన యతి శీఘ్రకాలమునకే తటస్థించుచుండుట యింకను భయకారణముగనున్నది ఈకారణముచే నిన్న యిబారాకువచ్చినవారు రాలివెలుపలనే యుండి సాయంకాలము కాకమునుపే స్వస్థలములకు తరలిపోయిరి. (స్వ. వి.)

మార్కాపురంతాలూకా

ఆగస్టు 3:—1-8-42వ తేదిశనివారముతో అంత్యమైన వారమునందు ఈ పట్టణమునను, బరిసరములనున్న దరిమడుగు వాగులవరం, రాజుపాలెం గ్రామములందును 24 గురికి కలరా వ్యాధి సోకగా తొమ్మిదిమంది మరణించిరి. యిప్పటికి యీపట్టణమున మాత్రం ఆరు రోజులుగ క్రొత్తకేసులు లేవు.

నరసారావుపేట తాలూకా

నరసారావుపేట, ఆగస్టు 2:—

యిచ్చట కలరా రెండు మూడు రోజుల నుండి ప్రారంభమైనది. యింతవరకు అయిదుగురికి తగిలినది. ముగ్గురు చనిపోయినారు. యిచ్చటి మ్యునిసిపల్ అధికారులీ రోగము రూపుమాపుటకు తగినచర్యను తీసుకొనుచున్నారు. ఇనాక్యులేషను చేయుటకు స్పెషలుగా డాక్టరును, బావులయందు మందు కలుపుటకు వేరే స్టాఫును నియమించినారు. (స్వ. వి.)

కోటిగజముల నూలు

వినయాశ్రమం కానుక

నిడుబ్రోలు, జూలై 31:—

రాబోవు శ్రీ మహాత్మాజీ 74 వ జయంతి సందర్భమున మహాత్మాజీకి ఆశ్రమము తరపున ఒక కోటిగజముల ఖాదినూలు సమర్పించవలసివున్నది. కాన ఆశ్రమపరిసరముల వారు యికర ప్రదేశములవారు నూలంపడికి పంపవలయుననియు, జయంతిదినందు 74 రోజులనుంచి కార్యక్రమము ప్రారంభించబడును. మహాత్మునికి సమర్పించు కానుకలకు అఖిలభారత చరఖాసంఘము ఆంధ్రశాఖవారు కూపనలు యిచ్చుటకు ఏర్పాటుచేసినారు. ప్రతివారు జయంతికార్యక్రమమునకు విరాళములు నూలుయిచ్చి తోడ్పడవలయునని శ్రీ శాస్త్రిగారు తెలియజేయుచున్నారు. (స్వ. వి.)

ఆంధ్ర సారస్వత పరిషత్తు పంచవింశ ద్వార్షికసభ

నూజివీడు, జూలై 30:—

ఆంధ్ర సారస్వత పరిషత్పంచవింశద్వార్షిక సభ యీ సంవత్సరము నూజివీడులో జరుపుటకు పరిషదధ్యక్షులు నిశ్చయించి వలయు నేర్పాటుల జేయుచున్నారు. రజతోత్సవసభకు జయపుర సంస్థానాధీపతులు అధ్యక్షత వహింపవలసినదిగా కోరబడిరని సచివాగ్యదర్శి వ్రాయుచున్నాడు.

చౌకధాన్యం డిపోలు

దగ్గుపాడుగ్రామ రైతుసంఘం ఆదర్శం

నిడుబ్రోలు, జూలై 29:—

గుంటూరు జిల్లారైతుసంఘం ప్రధాన కార్యదర్శి బాదిన సుబ్బారావుగారిట్లు వ్రాయుచున్నారు:—

యుద్ధమూలకంగా ధరల పెరుగుదల సాకుగా కొని గ్రామాలలోని చిల్లర దుకాణదారులు మార్కెట్టు ధరలకు రెట్టింపువరకు కూడా పెంచి అధికలాభాలు సంపాదిస్తూ వీదులకు ఇబ్బంది కలుగజేయుచున్నారు. ఆవసరమైన ప్రాంతాలలో చౌకడిపోలు పెట్టి అసలు ధరలకు అన్నివస్తువులను అమ్మించవలసినదిగా రైతుసంఘాలు ఎంత ఆందోళన చేసినా, ప్రభుత్వోద్యోగులు మాటలతోనే కాలము గడపుదుండిరి.

బాపట్లతాలూకా దగ్గుపాడులో గ్రామరైతుసంఘం చౌకడిపో స్థాపించి ఆసలు వెలలకే అమ్ముచున్నారు. పరకలు దొరకు చోట్లనుండి దగ్గుపాడుకు వలయుబట్టలు రైతులు పుచికంగా యిస్తున్నారు. తత్ఫలితంగా రూపాయకు 2½ మానికబియ్యం కొంటున్న వీదులకు 3 మానికలకుపైగా లభించుచున్నవి.

దగ్గుపాడు గ్రామ రైతుసంఘాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వము, రైతుసంఘాలు అవసరమగు ప్రతిసెంటరులోను చౌకడిపోలు పెట్టి అధికలాభాల దోపిడికి గురియగుచున్న వీదిరైతు కూలీప్రజల రక్షణకు తోడ్పడాలని ప్రార్థన.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

సిండికేటుకు ఎన్నిక

మద్రాసు, ఆగస్టు 5:—

సెనెటునుంచి సిండికేటుకు ఎన్నుకొనబడుటకు ఈ క్రిందివారి పేర్లు సూచింపబడినవని ఆంధ్రవిశ్వవిద్యాలయ రిజిస్ట్రారు వ్రాస్తున్నారు

శ్రీ రేబాల దశరథరామిరెడ్డి, దేశిరాజు హనుమంతరావు, తెల్లాకుల జాలయ్య, కడప కోటిరెడ్డి, తరిశెట్టి రామారావు, దిగుమర్తి రామస్వామి కందాళ సర్వేశ్వరశాస్త్రిగారలు ఓటింగుపేపర్లు సెనెటుమెంబర్లకు శనివారం 8 వ తేదీ పంపబడును.

శ్రీ॥ శ్రీ॥ భోగరాజు కోదండరామయ్యగారు

ఏలూరు, ఆగస్టు 3:—

ఈ జిల్లాలో ధార్మికులనుపేరు పొందినవారైన శ్రీ భోగరాజు కోదండరామయ్యగారు తమ 66 వ ఏట గుండుగొలనులో స్వగృహమున జూలై 28 వ తేదీని స్వర్గస్థులైరని తెల్పుటకు విచారించుచున్నాము. శ్రీ కోదండరామయ్యగారు చిన్న తిరుపతి యనబడు ద్వారకా తిరుమలలో ధర్మసత్రము నొకదానిని, కొవ్వూరు సంస్కృత పాఠశాలలో దేవాలయమును నిర్మించుటయేగాక నిరన్నదానమునకు గూడ ప్రసిద్ధినొందిరి. (స్వ. వి.)

ఆంధ్ర కాందిశీకుల సహాయసంఘం రాయబారం

11 వ తేదీన బెజవాడలో గౌ॥ ఆనేగారిని సందర్శించెదరు

బెజవాడ, ఆగస్టు 3:—

ఆంధ్రరాష్ట్రీయ కాందిశీక సహాయ సంఘ అధ్యక్షులను అవధానుల్లి నారాయణరావుగారు బెజవాడనుండి ఈ ప్రకటన జేయుచున్నారు.

జేశాంతర భారతీయశాఖకు మంత్రిగానున్న ఆనరబిల్ ఆనేగారు ఈ నెల 11 వ తేదీన బెజవాడమీదుగా తిరిగివెళ్లునప్పుడు ఆంధ్రరాష్ట్రీయ కాందిశీక సహాయసంఘ రాయబారులు శ్రీవారిని బెజవాడలో దర్శించి కాందిశీకుల కష్టసుఖములను విన్నవించుటకై చెన్నపురి ప్రభుత్వమువారు ఏర్పాటుచేశారు.

ఒక ప్రణాళికను తయారుచేసి శ్రీ ఆనేగారికి సమర్పించెదము. బెజవాడకు రాగలిగినవారు 10-8-42 తేదీకి రావలెను. (స్వ. వి.)

నూలుసప్లయి సలహాసంఘం

చెన్నపురి, ఆగస్టు 5:—

ప్రభుత్వ ప్రకటన:—

చేతగాండ్రకు నూలు సప్లయి స్కీము అమలుపరచుటకుగాను ఒక సలహాసంఘము ఏర్పాటు అయినది. యూరప్ కమిషనరు దీనికి అగ్యక్షుడు. ఇందు ఇండియన్ సభ్యమెంటు సబ్ కమిటీలో సభ్యులై ఉన్న ఆతికి, టోపు చిల్లరనూలు వ్యాపారస్థు లిద్దరికి, చేతగాండ్ర ప్రతినిధికి ఇందు ప్రాతినిధ్య ముండును. వీరి ఉద్యోగకాలము ఒక సంవత్సర మండును.

వేల్ పిక్చర్స్ లిమిటెడ్, మద్రాసు.
టాకీ ఫిలిముల అమ్మకము
ఈ కంపెనీయొక్క, దిగువ పేర్కొనిన చిత్రముల అమ్మకమునకు ది 1942 సెప్టెంబరు 3 వ తేదీలోపుగా సీలుచేయబడిన ఆఫర్లు కోరబడుచున్నవి:—

1. సీతాకళ్యాణము	తెలుగు	(సెగిటివుహక్కుతో ప్రదర్శింపవీలున	ఒక కాపి)
2. కృష్ణలీల	,,	(,, ,,	2 కాపీలు)
3. మాయాబజారు	,,	(,, ,,	3 కాపీలు)
4. మార్కండేయ	తమిళము	(,, ,,	2 కాపీలు)
5. పట్టనత్తార్	,,	(,, ,,	4 కాపీలు)
6 కళ్లాలామహారాజు	,,	(,, ,,	5 కాపీలు)

అమ్మకపు మరతులకు దిగువ అడ్రసునకు వ్రాసుకొనుడు.
(సం.) సి. పి. సారథి, మానేజింగ్ డైరెక్టరు.

★ స్టార్ ★
1942 ఆగస్టు 7 శుక్రవారమునుండి
అసహాయశూరుడైన జయంత్
రాజకుమారి, ఊర్మిల, డబ్లిపు. యం. ఖాన్ మొదలగు సుప్రసిద్ధ నటులు పాల్గొన్న
మెరె-సాజానా
రాత్రిదేవత
ఉద్రేకము కలిగించు సాహసకృత్యములతో నిండిన సంగీతమయ చిత్రము.
రాబోవు చిత్రము, నీగా నటించిన "ఎక్-రాత్"

గొంతునొప్పి
నివారణచేసుకొనుడు

గొంతునొప్పి బాధను కల్గించుచున్నను, మ్రింగుటకు కష్టమున్నను లేక దగ్గుత్తికపడినను విషనివారక ఆఘ్రాణశుభకరైన పెప్సును సేవింపుడు. గొంతుబాధల నన్నిటిని పోగొట్టును.
పెప్సులిల్లను నోటియందుంచుకొనిన దానిసారము. గాలిని పీల్చినప్పుడెల్లా ఊపిరితిత్తులవరకు వ్యాపించును. ఇందువలన గొంతుకలో నొప్పిని కలిగించునట్టి చెడినట్టి సన్నని నాళములకు ఉపశమనము కల్గును. వాపు తగ్గిపోవును. విషక్రిములు నిర్మూలించును. పెప్సు సేవించుటకు అనుకూలముగా నుండును. మందులవర్తకులు పెప్సు సీసా రూపాయి పంతున అమ్ముచున్నారు.
ఏజెంట్లు:—దాదా అండ్ కో, పి టి, మద్రాసు.
ఎల్లప్పుడు పెప్సు సేవింపుడు.

PEPS
విషనివారక ఆఘ్రాణ గుళికలు.

మోహింపచేయు
ముఖరాగమునకు
కాంతి
టాయిలెట్ సోపు.

క్రొవ్వు సంబంధము లేనిది

నాయకత్వము!

జీవామృతము

ఫలితమంలోగాని నాయకత్వము సంపాదించుటగాని లేక నిలబెట్టుకొనుటగాని సులభముగాను. బలవర్ధకౌషధములలో పండిత డి. గోపాలాచార్లవారి జీవామృతము నాయకత్వము వహించి యున్నది. ఏలనన అది పలునంవత్సరముల పరిశోధనా ఫలితముగ తయారుచేయబడినది. శరీరము, మెదడు, నరములు బలపర్చుటలోను, బలహీనత, జీవశక్తి నష్టముల మొదలగువాటిని పోగొట్టుటలోను దానికి సాటి లేదు. అది శరీరమున కంకుశ్రాంత జీవము నిచ్చును.

ఆయుర్వేదాశ్రమము
79, గోపతి నారాయణస్వామి చెట్టిరోడ్, త్యాగరాయనగర్, మద్రాసు.
అన్నిబెస్టర్లలోను, కెమిస్టులవద్దను దొరకును.

ఇండియాలోని బంగారం వంటి పంటలు...

ఇండియాలోని బంగారంవంటి పంటలు జర్మనీ స్వాధీనంచేసికొనిన యూరపు దేశాల్లో, జపాను స్వాధీనంచేసికొనిన చైనా ప్రాంతాల్లో పంటలను శత్రువులు కొల్లగొట్టుకొనిపోతున్నారు. న్యాయంగా అనభివింధించవలసిన రైతులు మలమల మాడి చచ్చిపోతున్నారు. మనకు ముఖ్యాధారము వ్యవసాయమైన ఇండియాలో ఇది జరగనివ్వగలమా? అనేక ఉత్పత్తి సాధనాలున్న ఇండియా శత్రువులదృష్టిలో పడింది. మనలను లోబరచుకొనేందులకు జపాను తియ్యటి మాటలను చెప్పును. ఆమాటలవిషయంలో జాగ్రత్తసుమా! జపానువారు వచ్చిన-స్త్రీలు, పిల్లలు మాడుటయే గనుక వారిని ఎదుర్కొనేందులకు సంయుక్తంగా మీశక్తులన్ ఉపయోగించండి.

జపానువారి నెదుర్కొనుటకై దేశీయ యుద్ధరంగమును తయారుచేయుడు.

Keep AWAY THOSE Germs

నిరంతరము వాడవలసినది

కేరళ

COAL TAR SOAP
CARBOLIC
KERALA SOAP INSTITUTE, CALICUT.

కేరళ కోల్‌టార్ సోప్
వ్యాధి క్రిములను సంహరించును

మా విధిని మేము నెరవేర్పవలెను

కాంగ్రెసు నిర్ణయమునకు క్రిప్సు జవాబు

బ్రిటిష్ అధికారం తొలగిన భారతదేశంలో అరాజకం ఏర్పడుననుభయం

యుద్ధం ముగియువరకు ఓర్పు వహింపవలెనను కోరిక

లండను, ఆగస్టు 6:—

సర్ స్టాఫర్డు క్రిప్సుగారు తమపై జేసిన విమర్శలకు సమాధాన మొసంగుచు జేసిన ప్రకటనలో కొంతభాగమును నిన్నటి పత్రికలో ప్రచురించితిమి. ఆ ప్రకటనలో నింకను జెప్పిన అంశములు యీక్రింది విధముగా నున్నవి:—

"భారతదేశంనుంచి బ్రిటిషు అధికారం పైదొలగి నట్లైతే ఈ తీర్మానము ఆచరణలో పెట్టిన ఇండియాలో పోలీసుశాఖవారి అధికారము పూర్తిగా పోతుంది. న్యాయస్థానములు పని చెయ్యవు. దేశములో క్రమపద్ధతి వుండదు. శాసనము లుండవు. దుర్మార్గులు స్వేచ్ఛగా ప్రజలసొత్తులను దోచుకుంటారు. అల్లరులు నేరములు చాలా అధికమవుతాయి. ఇటువంటి అరాజకస్థితిలో ఇండియాలో వీలైతే తాత్కాలికప్రభుత్వము నేర్పరుస్తానని గాంధిగారుసూచించారు అప్పుడువోటరులు వోటు చేయుటకు దేర్పాటులేవీ వుండవు అయాపార్టీలవారి ప్రతినిధుల సంఖ్యను నిర్ణయించుటకునిబంధనలుండవు. గాంధిగారున్ను గాంధిగారితో చేరే యితర పార్టీల నాయకులున్ను కలసి యీ ప్రభుత్వసంఘసభ్యులను నియమించవలసి వస్తుంది. ఇతరులు గాంధిపార్టీవారికి ప్రతికూలముగా పనిచేస్తారు. వారి ప్రభుత్వసంఘమువారి నుత్తరువులను తిరస్కరిస్తారు.

ఈ యుద్ధసమయములో ఇండియాలో అరాజకస్థితి యేర్పడినయడల మిత్రమండలివారి యుద్ధసన్నాహాలకన్నిటికికూడా గొప్పనిరోధము కలుగుతుంది గాని వక్కయిండియాకుమాత్రమే నష్టము కలుగదు.

తాత్కాలిక ప్రభుత్వమును యేర్పడడం అసంభవము

"మిత్రమండలిదేశాలవారు తాత్కాలిక ప్రభుత్వమువారితో వడంబడికలను చేసుకునే యడల బ్రిటను అమెరికా చీనాదేశముల సైన్యములు ఇండియాలో యిటుపైనికూడా వుండి శత్రువులతో పోరాడవచ్చుననియు, యుద్ధంలో జయము కలిగేవరకు మిత్రమండలి సేనలు ఇండియాలో వుండకతప్పదు" అని యిటీవల గాంధిగారు వ్రాశారు. వడంబడికలను చేసుకోవడంలో కష్టముండదు గాని యీసమయములో పైని తెలుపబడిన అరాజకస్థితిలో ఇండియాలో తాత్కాలిక ప్రభుత్వమును యేర్పరచుట కెంతమాత్రము వీలుండదని తోస్తుంది. ఇటువంటి ప్రభుత్వమును యేర్పడుటకు యిపుడున్న రాజ్యాంగ విధానమును పూర్తిగా మారుస్తూ కొత్తచట్టములను చెయ్యవలెను. ఇండియాలో అన్ని పార్టీలవారున్ను యీ కొత్త రాజ్యాంగ విధానమును ఆమోదించవలెను. లేకపోతే ఇండియాలో వెంటనే ప్రజాకలహము ప్రారంభమవుతుంది. ఇండియా మిక్కిలి గొప్ప దేశము. ఇటువంటి యుద్ధ సమయములో రాజ్యాంగవిధానములో సవరణలనువేయుట కెంతమాత్రము వీలులేదు. దానిని పూర్తిగా రద్దుచేసి మరిఒక కొత్తరాజ్యాంగ విధానమును సిద్ధపరుచుట కసలే వీలుండదు. అని బ్రిటను దొరతనమువారు నిశ్చయించారు. ఏలననగా శత్రుదేశములవారిని పూర్తిగా వోడించుటకు తమతో చేరిన దేశాలను బ్రిటిషు దొరతనమువారి ప్పుడు వదలివేయగూడదు. వారు వదలివేయరు. ఈ దేశాలవారిదివరకే చాలా నష్టకష్టాలకు పాల్పడి వున్నారు.

యుద్ధానంతరము ఇండియాకు విధిగా స్వాతంత్ర్యము లభిస్తుంది

యుద్ధము ముగిసినవెంటనే ఇండియాకు స్వాతంత్ర్యములభించుటకు సంపూర్ణమైన అవకాశమును కలుగజేస్తామని బ్రిటను దొరతనం వారిదివరకే బైవసాక్షిగా వాగ్దానంచేశారు. దీనికి మిత్రమండలిదేశాల దొరతనములన్నీ సాక్షులుగా వున్నాయి ఈవాగ్దానమును బ్రిటను దొరతనమువారు విధిగా నెరవేరుస్తారని నేనిప్పుడు మళ్లీ నిర్ధారణగా చెబుతున్నాను.

మిత్రమండలి దేశాలకన్నిటికి కూడా ఇది మిక్కిలి గొప్ప కష్టకాలము. యిటువంటి సమయములో మిత్రమండలివారు తమ మరతులను అంగీకరించేలాను దేశములో ఏదోవక పక్షమువారుమాత్రమె. (ఆ పక్షము చాలా ముఖ్యమైనదైనను యెక్కువమంది సభ్యులతో కూడినదైనను) మిత్రమండలివారికి సత్రిడిని కలిగించుటకు ఇండియాలోని ప్రజలలో అత్యధికసంఖ్యాకులు అంగీకరించరు. వారి కిది యెంతమాత్రము యిష్టము లేదని నాకు తెలుసును.

కాంగ్రెసువారి దూషణవాక్యాలు

నేను ఢిల్లీలో చేసినయత్నములను గురించి కాంగ్రెసు ప్రధాననాయకులలో చాలామంది అతికఠినముగా నన్ను దూషిస్తూ ప్రకటనలను చేశారు. భారతీయులకు బ్రిటనుదొరతనమువారికి యిదివరకు కలిగిన విభేదము లన్నీ తొలగిపోతాయన్న గట్టినమ్మకముతోనే నేను మిక్కిలి ప్రమాదకరమైన యీ యుద్ధసమయములో మీ మనము మీద బ్రిటనుంచి ఎన్నో మైళ్ళ దూరములో వున్న ఇండియాకువెళ్లి వీటినిగురించి ఇండియాలోని అన్ని పక్షముల నాయకులతోను చర్చించాను. దౌర్జన్యముతో కాంగ్రెసునాయకులు నన్ను కఠినముగా దూషించుటవలనను బ్రిటను దొరతనమువారిని ఖండించుట వలనను ఇండియాకు స్వాతంత్ర్యము లభించుట కిపుడున్న నిరోధములు తొలగవు. ఈ దూషణవల్ల ఉభయులకు కూడా ఉద్రేకము చాలా అధికమవుతుంది. రెండుపార్టీలకు సంఘర్షణ తప్పనిసరిగా జరుగుతుంది.

యుద్ధమువల్ల యిపుడు యేర్పడిన కష్టములన్నిటిని కాంగ్రెసునాయకులు సరిగా తెలుసుకొని సహేతుకముగా వాదించినయడలను సూచనలను చేసినయడలను రెండవపార్టీవారు అధికమైన గౌరవభావముతోను సానుభూతితోను వాటినిగురించి ఆలోచించుటకు వీలవుతుంది.

జపానువట్ల అనుకూలభావానికి కారకులెవరు?

"ఇండియాకు వెంటనే స్వాతంత్ర్యము లభించనియడల భారతీయులలో అడగివుండి కుములుతూ వున్న అసంతృప్తి సంబంధమైన క్రోధాగ్ని ఒక్కసారిగా ప్రజ్వలించి దావాగ్నివలె దేశమంతటా వ్యాపిస్తుంది. జపానువారి సేనలు ఇండియాలో ప్రవేశించగలిగినయడల ఈ క్రోధాగ్ని జపానువారికి స్వాగతముగా కూడా యేర్పడుతుంది". అని గాంధిగారు యిటీవలనే చెప్పారు. ఇది యిప్పటి హరిజనపత్రికలో ప్రకటించబడెను.

"యుద్ధముముగిసిన వెంటనే ఇండియాకు స్వాతంత్ర్యమియ్యబడునని బ్రిటను దొరతనమువారిదివరకే ప్రపంచములో అన్నిదేశాల వారికికూడా స్పష్టంగా తెలిసేలాగు బహిరంగముగా ప్రకటనలను చేశారు. ఈ యుద్ధములో మిత్రమండలికి జయము కలిగితేగాని ఇండియాకు స్వాతంత్ర్యము లభించదు" అని కాంగ్రెసు నాయకులున్ను గాంధిగారున్ను ఇండియాలో ప్రజలందరికి మిక్కిలిస్పష్టముగా తెలియజేసినయడల భారతీయులు జపానువారికి స్వాగతమియ్యరు, అని నేను గాంధిగారు మొదలైనవారికి తెలియజేస్తున్నాను. ప్రజలలో అసంతృప్తి చాలాఅధికమైనమాట నిజమేఅయినయడల దీనికి గాంధిగారు మొదలైనవారు చేస్తున్న ప్రచారమే ముఖ్యకారణము.

గాంధిగారి పాత ప్రకటన

"ఇండియాకుస్వాతంత్ర్యమియ్యబడునన్న గట్టినమ్మకమును బ్రిటనుదొరతనమువారొకసారి నాకు కలుగజేసినయెడల అది కొనసాగుటకంత అధికమైన ఆలశ్యము జరిగినా కూడా నేను లెక్కచేయను" అని గాంధిగారు నెనుకవకసారి కొన్ని సంవత్సరములకు పూర్వము చెప్పినట్లు నాకు జ్ఞాపకమున్నది. ఇప్పుడు బ్రిటనుదొరతనమువారు గాంధిగారి కిటువంటి గట్టి నమ్మకము కలిగేలాగు మిక్కిలి స్పష్టముగాను బహిరంగముగాను చాలా ప్రకటనలను చేశారు. యుద్ధము ముగిసినవెంటనే ఇండియాకు స్వాతంత్ర్యము లభిస్తుందని వారు నిర్ధారణగా కాలనిర్ణయమునుకూడా చేశారు. అలాటప్పుడు నేడే ఇండియాకు స్వాతంత్ర్యము లభించవలెనని పిడుగుపాటుగా గాంధిగారు కోరుట అనుచితముకాదా? అందులోను మిత్రమండలి దేశాలకు ప్రత్యేకమైన కష్టనష్ట యేర్పడిన యీ సమయములో గాంధిగారిలాగు కోరవచ్చునా?

బెదరింపులకు ప్రభుత్వం లొంగదు

నేను ఇండియాను సందర్శించినప్పుడు కాంగ్రెసునాయకులు యీ యుద్ధ సమయములో కొనసాగించదగిన సూచనలను వేటినికూడా చేసివుండలేదు. దేశములో దౌర్జన్యమున్ను అరాజకమున్ను గన్గలుగున్ను కలుగుతా యని కాంగ్రెసువారు బెదరిస్తున్నారు. ఈ బెదరింపులకు ఇండియా దొరతనమువారు గాని బ్రిటనుదొరతనమువారున్ను లొంగుతారని కాంగ్రెసువారు రాజకీయసూచనలు. కాంగ్రెసువారి బెదరింపులకు దొరతనమువారు లొంగగూడదని ఇండియాలోని మిక్కిలి గొప్ప పక్షాలనాయకులిద్దరికి ప్రకటనలను చేశారు.

మేము భారతీయులను బెదరించుటగాని మావిధిని మేము నెరవేర్చకతప్పదు. యుద్ధం ముగిసేవరకు ఇండియాలో శాంతిక్రమములను కాపాడుట దొరతనమువారికి ప్రధానకర్తవ్యమైవున్నది. ఇండియాలో ముఖ్యమైన అల్పసంఖ్యాకసంఘములవిషయములోను మిత్రమండలిదేశాలవిషయములోను తమకుగల బాధ్యతను దొరతనమువారిప్పుడువదలుకొనజాలరు.

ఇండియాను మిక్కిలి శీఘ్రముగా నే సక్రమమైన అభివృద్ధి కలిగేలాగు పనిచేయునట్లు భారతీయులు నిర్ణయించుట కిప్పుడు కూడా అవకాశము లున్నాయి ఇండియాకు స్వాతంత్ర్యము లభించవలెనని యెటువంటి పట్టుదలతో భారతీయులందరు కోరుతున్నారో అటువంటి పట్టుదలతోనే దీనిని బ్రిటను దేశీయు లందరుకూడా కోరుతున్నారు. అని నేను నిర్ధారణగా చెబుతున్నాను. వెంటనే ఇండియాకు స్వాతంత్ర్యము నియ్యగూడదన్న దురుద్దేశము బ్రిటిషువారికి యేకోశములోనుకూడా లేదు. యుద్ధము జరుగుచూవుండగా రాజ్యాంగవిధానమును మార్చుట కెంతమాత్రము వీలులేదు గనుకనే వెంటనే ఇండియాకు స్వాతంత్ర్యము లభించుట కభ్యంతరము కలుగుతూవున్నది. యుద్ధము చాలా శీఘ్రముగనే నుగియగలదు. ఈ స్వల్పకాలముకూడా భారతదేశములోని కోట్లకొలది సామాన్యప్రజలందరు వారిమిని బూనవలెనని బ్రిటను దొరతనమువారున్ను బ్రిటను దేశీయులన్నా కూడా కోరుతున్నారు.

పరస్పర విశ్వాసము

దీనిలో మిక్కిలి కఠినమైన సమస్యలు చాలా వున్నాయి. భారతనాయకులున్ను బ్రిటిషు ప్రభుత్వప్రతినిధులున్ను కూడా పరస్పరవిశ్వాసమును కలిగివుండి అధికమైన శాంతముతో నిష్కపటముగా వీటిని గురించి చర్చిస్తారనినేను మనః పూర్వకముగా ఆశిస్తూన్నాను. రెండుదేశాల వారున్ను వీటిని పరిష్కరించుటకు దీక్షబూనినయడల దౌర్జన్యము జరుగనవసరము లేదు. ఇండియాకు తప్పకుండా త్వరలోనే స్వాతంత్ర్యము లభిస్తుంది. ఇటుపైన ప్రపంచములో యుద్ధములు జరగకుండా చేయుటలోను శత్రువులను వోడించుటలోను భారతీయులు మిత్రమండలి దేశాలవారితో కలసి పనిచేస్తారు. భారతీయులు ప్రపంచమునకు ప్రత్యేకమైన సేవనుకూడా చేస్తారు.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 7:—

(రబ్బరు పాలు బాలు 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిక్‌పప్పు ఆఫీసురకం	52-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం	99-0-0
ఎక్సు సెల్లర్	102-0-0
టెంకాయనూనె 88 పౌనులుగల డబ్బా 1-కి	13-0-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సు సెల్లరు	
ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	132-0-0

చక్కెర

ప్యారీ యస్. యఫ్. ఓ. ఆర్. నెల్లికుప్పం	32-2-6
మదరాసు ధర	34-2-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 7:— 12-30 గం.

సవరను 1-కి	(టోకుధర)	39-10-0
సవరను 1-కి	(చిల్లరధర)	39-12-0
మింటుబార్ గోల్డు తులా 1-కి	(రెడి)	53-2-0
,, ,,	(వాయి)	53-5-0
గోల్డుమూసా తులము 1-కి		52-10-0
సీసు వెండి తులము 100-కి	(రెడి)	86-0-0
వెండి ,,	(వాయి)	84-6-0
వెండి తులం 1-కి		0-14-0

ధాన్యపు ధరలు

మదరాసు, ఆగస్టు 6:—

కందిపప్పు (ఆగ్రా)	196	22-6-9	22-8-9
పంజాబు సెనగలు	205	21-0-9	21-8-9
,, సెనగపప్పు	215	22-8-9	22-12-9
హిందుస్తాన్ సెనగలు	200	17-12-9	18-0-9
,, సెనగపప్పు	205	20-10-9	20-12-9
స్టీమరు మైబావిండి	196	24-10-9	24-12-9
తాళంచెవి మార్కు తెల్లనిపిండి	196	23-8-9	23-10-9
కందులు	205	పౌ 17-0-9	18-0-9
ఉద్దులు	(205	పౌ) 17-0-9	18-0-9
పత్తాణి	(200	పౌ) 19-8-9	19-12-9

బొంబాయి పంటలు

బొంబాయి, ఆగస్టు 6:—

అవిసెగింజలు	(సెప్టెం)	రూ 8-7-3
వేరుసెనగలు	(ఆగస్టు)	రూ 62-13-0

(అ. ప్రె.)

ఉత్సాహము - ఉద్రేకము

(1 వ పేజి తరువాయి)

మరియు, క్లాసిక్ విక్టిమ్ ఆఫ్ మాపరన్ ఇంపీరియలిజము (సామ్రాజ్య తత్వ సంప్రదాయమునకు గురియైన భారతదేశము) అను నాట్యములో "విక్టిమ్"? అనునూట తీసివేసి 'లాంగు' (దేశము) అనునూట నిముడ్చవలెనని గూడ శ్రీ విశ్వనాథంగారు సవరణ ప్రతిపాదింప నుద్దేశించుచున్నారు.

అసలు తీర్మానములోని మాటలకు సామ్రాజ్యతత్త్వ సంప్రదాయమునకు గురియైన దేశము యని అర్థము.

చిరకాలమునుండియు సామ్రాజ్యతత్త్వము పాతుకొనిపోయిన దేశము భారతదేశమని సవరణకు అర్థమగును.

అ. భా. కా. కమిటీలో మహాత్ము డుపన్యసించును

బొంబాయి, ఆగస్టు 6:—

అ. భా. కా. కమిటీ సభజరుపుట కన్ని యేర్పాటులు పూర్తియైనవి. 10 నుండి 500 రూపాయల టిక్కెట్లన్నియు అమ్ముడుపోయినవని రాష్ట్రీయ కాంగ్రెస్‌కమిటీవారి ద్వారా తెలియుచున్నది.

అ. భా. కా. కమిటీ రేపు మధ్యాహ్నము 2 గంటలకు సమావేశమగును. కాంగ్రెస్ మహాసభాధ్యక్షుని ప్రారంభోపన్యాసానంతరము గాంధిమహాత్ముడు ఉపన్యసించునని తెలియుచున్నది.

మౌలానా అజదు ప్రకటన

బొంబాయి, ఆగస్టు 6:—

వర్కింగ్‌కమిటీ సమావేశము పూర్తియైన తరువాత కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు ఈ క్రిందివిధముగా చెప్పిరి:—

వర్కింగ్‌కమిటీసభ తిరిగి రేపు ఉదయం సమావేశమగును. అప్పుడు అ. భా. కాం. కమిటీసభ్యులు నోటీసిచ్చిన తీర్మానములను విచారించి నిర్ణయములు గావింతుము.

ఉద్యమ మెప్పుడు ప్రారంభమగునని ప్రశ్నింపగా యిప్పుడేమియు చెప్ప వీలుకాదని మౌలానా అజదుగారనిరి.

'ముందు ప్రారంభముకానున్న ఉద్యమము విషయమై కాంగ్రెసువారులకు వివరముగా ఉత్తరువులను సంపుటగూర్చి యిప్పుడు నేనేమియు చెప్పుట ఉచితముకాదు' అని మరియొక ప్రశ్నకు ప్రత్యుత్తర మొసగుచు మౌలానా అజదుగారనిరి.

మరే తీర్మానములు నుండవు

మరెట్టి తీర్మానమును వర్కింగ్ కమిటీవారు అ. భా. కాంగ్రెస్‌కమిటీకిసంపుదురని నేను తలపను అని మౌలానా అజదుగారు చెప్పిరి.

ప్రతినిధుల ఎన్నికల విషయమై మాట్లాడుచు ఈ ఎన్నికలకు తారీఖులు యిదివరకే నిర్ణయింపబడెననియు, ఉద్యమము ప్రారంభ మగుచో ఎన్నికలు ప్రస్తుతము ఆగిపోవుననియు అజదుగారనిరి.

అ. భా. కాం. కమిటీ సభ శనివారమే ముగియవచ్చును. వర్కింగ్ కమిటీ తీర్మానమును పండిత నెహ్రూగారు ప్రతిపాదింతురు. సర్దార్ పటేలుగారు సమర్థింతురు.

సర్ విజయాగారి రాక

బొంబాయి, ఆగస్టు 6:—

అ. భా. కాం. కమిటీ సమావేశమునకు హాజరగుటకై విజయనగరం మహారాజకుమార్ సర్ విజయాగారు బొంబాయివచ్చిరి.

సత్యనారాయణ సింగుగారు మహాత్ముని దర్శించిరి

బొంబాయి, ఆగస్టు 6:—

భారత శాసనసభలో కాంగ్రెసుపార్టీ ప్రధాన సమావేశ కర్తయగు శ్రీ సత్యనారాయణ సింహగారు నేటిఉదయము మహాత్ముని దర్శించి రాజేంద్రప్రసాదుగారు పంపిన లేఖ నిచ్చిరి. కాంగ్రెసు నిర్ణయముపట్ల తీహారు కార్మికులపైఖరి యెట్టిదో సింహగారు మహాత్ముని తెలిపించిరి.

మద్గిరాల

చందాదారులకు మనవి

మద్గిరాల, నందివెలుగు మరియు పరిసర గ్రామాలలో మా ఆంధ్ర దిన, సచిత్రవార భారతీ పత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు వుయ్యూరు నేమనలో న్యూస్ ఏజన్సీ ప్రొప్రయిటరు శ్రీ ఆరిగపూడి వెంకట్రామచౌదరిగారిని మా న్యూస్ ఏజంటుగా 6-8-42 నుండి నియమించినామని పై ఏరియాలోని మా చందాదారులు గమనించగోరెదము.

మేనేజరు,
ఆంధ్రపత్రిక,

శ్రీ శ్రీ గనోక్సైల్ అన్నిచోట్ల దొరకును

అన్నిసెగలను అద్భుతముగా తగ్గించును.
ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

ది సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ, లిమిటెడ్, మద్రాసు.

స్వల్ప వెట్టుబడిదారులకు పాలసీలు

స్వల్ప ఆదాలను లాభములతోకూడిన మా ఎండోమెంటు పాలసీలపై సురక్షితముగా పెట్టుబడి కొనవచ్చును. ఏలనన అవి లాభముసంపాదించుటయే కాక వృద్ధాప్యము ఆవరించినపుడుగాని లేక ఆశ్రితులకుగాని మంచి మొత్తమును చేకూర్చును.

వి. వెంకటాచలం, యం. ఏ., బి. యల్.,
సెక్రటరి.

ఎలెక్ట్రిక్ PSG మోటార్



- శుద్ధ స్వదేశి
- మిక్కిలి సామర్థ్యముగా పనిచేయును.
- చాలకాలము నమ్మకముగా పనిచేయునని గ్యారంటీ యివ్వబడును.

పూర్తి వివరములకు:—
పి. ఎస్. జి. అండ్ సన్సు వారిటి యిండస్ట్రియల్ యిన్‌స్టిట్యూట్, కోయంబత్తూరు సౌత్ యిండియా.

జీవిత భీమాకొరకు ప్రూడెన్షియల్

ప్రూడెన్షియల్ ఎష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్
(అంతర్జాతీయం)
ప్రిన్సిపల్ ఏజంట్సు: చెట్టి, నిలాండ్స్ అసోసియేట్ ఆఫ్ కంపెనీ
17, నాట్టు నీడ రోడ్డు, మద్రాసు.

PAK 30 10.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.